# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

తెలుగు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI,

ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి

శుక్రవారం 24 జనవరి, 2025

సంపుటి : 03 / సంచిక : 357/ పేజీలు : 8 / వెల : రూ.5/-




తెలంగాణతో అమెజాన్ భారీ ఒప్పందం..



## కాగ్నిజెంట్ నుంచి త్వరలో...

# ఏపీకి గుడ్ న్యూస్..!!

- విశాఖ, విజయవాడ, తిరుపతిలో 2.2 మిలియన్ చదరపు అడుగుల కోవర్కింగ్ స్పేస్ అందుబాటులో ఉంది
- ప్రాంతీయ విస్తరణ ప్రణాళికల్లో భాగంగా విశాఖపట్నం వంటి టైర్-2 నగరాల్లో కార్యకలాపాలు ప్రారంభించాలి
- ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి వాటిలో హైస్కిల్డ్ వర్క్ ఫోర్స్‌ను తయారుచేయడానికి ఏపీ ప్రభుత్వంతో భాగస్వామ్యం వహించాలి
- కాగ్నిజెంట్ టెక్నాలజీస్‌లో పనిచేస్తోన్న 80వేలమంది ఉద్యోగులను టైర్ -1 నుంచి టైర్ -2 నగరాలకు మార్చేందుకు ప్రణాళికలు ప్రకటించాం
- ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలపై త్వరలోనే సానుకూల నిర్ణయం తీసుకుంటాం : మంత్రి నారా లోకేశ్

2లో

దావోస్ పర్యటనలో భాగంగా కాగ్నిజెంట్ సీఈవో రవికుమార్‌తో మంత్రి నారా లోకేశ్ భేటీ అయ్యారు. కాగ్నిజెంట్ నుంచి త్వరలోనే ఏపీకి గుడ్ న్యూస్ రాబోతోందని లోకేశ్ తెలిపారు. విశాఖ, విజయవాడ, తిరుపతిలో 2.2 మిలియన్ చదరపు అడుగుల కోవర్కింగ్ స్పేస్ అందుబాటులో ఉందని తెలిపారు. కాగ్నిజెంట్ గ్రోత్ స్ట్రాటజీ, ప్రాంతీయ విస్తరణ ప్రణాళికల్లో భాగంగా విశాఖపట్నం వంటి టైర్-2 నగరాల్లో కార్యకలాపాలు ప్రారంభించాలని

# అత్యం మైనింగ్ పైత్యం..!

- అనుమతులు మించి తవ్వకాలు..!
- చెరువుల ఆక్రమణలు.. కాలువలపై వంతెనలు..!
- నీరు.. గాలి.. శబ్ద కాలుష్యం...!
- పంట పొలాలు బీడు భూములుగా మారుతున్న వైనం..?
- కిడ్నీ రోగులుగా మారుతున్న గ్రామస్తులు..?
- తూతూ మంత్రంగా అధికారులు చర్యలు..!





**పార్వతీపురం జనవరి 23 సూర్య న్యూస్:** పార్వతీపురం మన్యం జిల్లా గరుగుబిల్లి మండలం, చిన గొడబ రెవెన్యూ పరిధిలోని ఉన్నటువంటి అత్యం మైనింగ్ ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోతుందని స్థానిక రైతులు మండిపడితున్నారు.అనుమతులు మించి 100 అడుగుల లోతు వరకు తవ్వకాలు చేపడుతున్నారని చుట్టూ వైపుల చినగుడబ, పేదగుడబ, బాలగుడబ, కొంకడివరం, గదబవలస, శివరాంపురం గ్రామస్తులు చెబుతున్నారు.వీరి మెనింగ్, క్రషింగ్ అవసరాల కోసం చెరువులను ,బందలను ఆక్రమిస్తూ నీటి వనరులు లేకుండా చేస్తున్నారని గగ్గోలు పెడుతున్నారు.అలాగే దుమ్ము ధూళితో పంటలు సరిగా పండటం లేదని, మైనింగ్ అనధికారిక చర్యలతో ప్రకృతి నాశనం అవుతుందని, నీరు, గాలి కాలుష్యంతో పంట పొలాలు బీడు భూములుగా మారుతున్నాయని, అలాగే కిడ్నీ, ఊపిరితిత్తుల రోగుల సంఖ్య క్రమంగా పెరిగిపోతుందని, ఇప్పటికే పలువురు మరణించారని పరిసర ప్రాంతాల ప్రజలు, రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండా ప్రభుత్వ స్థలాల్లో పామాయిల్ సాగు,అక్రమ విద్యుత్ లైన్లు, స్విమ్మింగ్ పూల్ తలపించే నీటి తొట్టెలు, రవాణాకు కోసం అక్రమ కల్వర్టులు, నిర్మాణాలు రహదారులు, నీటిని తోడేందుకు అక్రమ మోటార్లు,ఇలా చెప్పుకుంటూ పోతే ఇష్టారాజ్యంగా అత్యం మైనింగ్ క్వారీ ఆటలు సాగుతున్నాయని ఆందోళన చెందుతున్నారు. ఈ మేరకు పెద్ద ఎత్తున మైనింగ్

..2వ పేజీలో

## ఈ సారి భారతరత్న

# దక్కేది ఎవరికి?

### రేసులో ముందున్న ఆ ఇద్దరు..!

**రిపబ్లిక్ డే వేళ భారతరత్న ఈ సారి ఎవరికి ఇవ్వబోతున్నారన్న చర్చ మొదలయ్యింది. గత ఏడాది భారతరత్న చరిత్రలోనే అత్యధికంగా ఐదుగురికి భారతరత్న ప్రకటించారు. ఈ సారి కూడా దేశ అత్యున్నత పౌరపురస్కారం రేసులో పలువురు ప్రముఖులు నిలుస్తున్నారు. ఈ రేసులో రతన్ టాటా, మన్మోహన్ సింగ్ ముందున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని ప్రస్తుతం ఎన్డీయే ప్రభుత్వంలో కీలకంగా ఉన్న టీడీపీ కోరుతోంది.**

ఈసారి దేశ అత్యున్నత పౌరపురస్కారం భారతరత్నను ఎవరికి ప్రకటిస్తారన్న అంశంపై ఆసక్తికర చర్చ మొదలయ్యింది. ఎప్పటిలానే పలువురు రాజకీయ ప్రముఖులకు భారత రత్న ఇవ్వాలన్న డిమాండ్ బలంగా వినిపిస్తోంది. మరికొందరు ప్రముఖుల పేర్లు కూడా భారత రత్న రేసులో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. రిపబ్లిక్ డే వేళ త్వరలోనే భారత రత్న పురస్కారాలని కేంద్ర ప్రభుత్వం ప్రకటించే అవకాశముంది. మరి భారతరత్న పురస్కారం రేసులో ఉన్న ప్రముఖులను పరిశీలిస్తే.. భారత రత్న పురస్కార రేసులో ధివంగత పారిశ్రామికవేత్త రతన్ టాటా, ధివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ముందున్నట్లు ఢిల్లీ వర్గాల సమాచారం. గత ఏడాది అక్టోబర్ మాసంలో రతన్ టాటా కన్నుమూశారు. ముందు నుంచే ఆయ




నకు భారతరత్న ఇవ్వాలన్న డిమాండ్ ఉంది. మరణానంతం ఈ డిమాండ్ మరింత బలపడింది. రతన్ టాటాకు భారత రత్న ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేస్తూ

..2వ పేజీలో

## దేశంలో స్టీల్ ఉత్పత్తి పెంచాలనేదే...

# ప్రధాని మోదీ లక్ష్యం..!!



**భీమవరం:** నష్టాల్లో ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణకు కేంద్ర ప్రభుత్వం భారీ ప్యాకేజీ ఇచ్చిందని కేంద్ర ఉక్కు, పరిశ్రమల శాఖ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ తెలిపారు. రూ.11,440 కోట్ల ఆర్థిక ప్యాకేజీ ప్రకటిస్తే అందులో రూ.10,300 కోట్లు క్యాపిటల్ షేర్స్ కింద, రూ.1,140 కోట్లు వర్కింగ్ క్యాపిటల్‌గా కేటాయించామన్నారు. ప్రైవేటీకరణ నుంచి విశాఖ స్టీల్ ప్లాంట్‌ను మినహాయించి, ఆంధ్రుల సెంటిమెంట్ కాపాడేందుకు కేంద్రం ఈ ప్యాకేజీ ప్రకటించిందని చెప్పారు. పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో నిర్వహించిన మీడియా సమావేశంలో శ్రీనివాసవర్మ మాట్లాడారు. "ఏపీ చరిత్రలో పరిశ్రమను కాపాడేందుకు ఇచ్చిన అతిపెద్ద ప్యాకేజ్ ఇది. కేంద్రంపై ఒత్తిడి తెచ్చి సాధించే అవకాశం కలిగినందుకు ఆంధ్రుడిగా గర్విస్తున్నా. దేశంలో స్టీల్ ఉత్పత్తి పెంచాలనేదే ప్రధాని మోదీ లక్ష్యం. ప్రస్తుతం నవంబర్, డిసెంబర్ జీతాలే రూ.230 కోట్ల వరకు పెండింగ్‌లో ఉన్నాయి. అతి త్వరలో స్టీల్ ప్లాంట్ ఉద్యోగుల వేతన బకాయిలు చెల్లిస్తాం. ప్రైవేటీకరణ ప్రకటించాక కూడా వెనక్కు తగ్గి, భారీగా ప్యాకేజీ ప్రకటిస్తే ఇంకా కొందరు దుర్మార్గపు ఆరోపణలు చేస్తున్నారు. భవిష్యత్తులో విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు మరో భారీ ప్యాకేజీ కూడా ఇస్తామని కేంద్ర ఉక్కు మంత్రి కుమారస్వామి ప్రకటించారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాదు. సెయిల్‌లో స్టీల్ ప్లాంట్ విలీనం చేయడం జరగదు. నష్టాల నుంచి బయటకు తీసుకొచ్చాక అప్పగించమని సెయిల్ చెప్పింది. ఈ నెలాఖరులోగా ముడిసరకు తీసుకొచ్చి, ఉత్పత్తి ప్రారంభిస్తాం. ఆగస్ట్ నెలాఖరుకి పూర్తి సామర్థ్యం పెంచి స్టీల్ ప్లాంట్‌ను నష్టాల బాటలోంచి లాభాల్లోకి తీసుకొస్తాం. సొంత గనులు

..2వ పేజీలో

### ఏపీ ప్రజల సెంటిమెంట్‌ను కాపాడేందుకే విశాఖ ఉక్కుకు ప్యాకేజీ

- నష్టాల్లో ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణకు కేంద్ర ప్రభుత్వం భారీ ప్యాకేజీ ఇచ్చింది
- రూ.11,440 కోట్ల ఆర్థిక ప్యాకేజీ ప్రకటిస్తే అందులో రూ.10,300 కోట్లు
- క్యాపిటల్ షేర్స్ కింద, రూ.1,140 కోట్లు వర్కింగ్ క్యాపిటల్‌గా కేటాయించాం
- ప్రైవేటీకరణ నుంచి విశాఖ స్టీల్ ప్లాంట్‌ను మినహాయించి,
- ఆంధ్రుల సెంటిమెంట్ కాపాడేందుకు కేంద్రం ఈ ప్యాకేజీ ప్రకటించింది
- ఏపీ చరిత్రలో పరిశ్రమను కాపాడేందుకు ఇచ్చిన అతిపెద్ద ప్యాకేజ్ ఇది..
- కేంద్రంపై ఒత్తిడి తెచ్చి సాధించే అవకాశం కలిగినందుకు ఆంధ్రుడిగా గర్విస్తున్నా..
- ప్రస్తుతం నవంబర్, డిసెంబర్ జీతాలే రూ.230 కోట్ల వరకు పెండింగ్‌లో ఉన్నాయి..
- అతి త్వరలో స్టీల్ ప్లాంట్ ఉద్యోగుల వేతన బకాయిలు చెల్లిస్తాం..
- వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాదు. సెయిల్‌లో స్టీల్ ప్లాంట్ విలీనం చేయడం జరగదు
- నష్టాల నుంచి బయటకు తీసుకొచ్చాక అప్పగించమని సెయిల్ చెప్పింది
- ఈ నెలాఖరులోగా ముడిసరకు తీసుకొచ్చి, ఉత్పత్తి ప్రారంభిస్తాం..
- ఆగస్ట్ నెలాఖరుకి పూర్తి సామర్థ్యం పెంచి స్టీల్ ప్లాంట్‌ను నష్టాల బాటలోంచి లాభాల్లోకి తీసుకొస్తాం
- సొంత గనులు లేకపోయినా వైజాగ్ స్టీల్ లాభాల్లో నడిచిన రోజులు ఉన్నాయి..
- దేశంలోని జిందాల్, జేఎస్‌డబ్ల్యూ వంటి ప్లాంట్‌లకూ సొంత గనులు లేవు..
- సొంత గనులు ఉంటే నష్టాలు రావనేది వాస్తవం కాదు : కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ



సూర్య



## తెలంగాణకు మరో రూ.45,500 కోట్ల పెట్టుబడులు..

# సన్ పెట్రో కెమికల్స్‌తో కీలక ఒప్పందం

**ఈ ప్రాజెక్టుల నిర్మాణ దశలో సుమారు 7,000 మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అంచనా..ప్రాజెక్టులు పూర్తయ్యాక స్థానిక ప్రజలకు భారీ స్థాయిలో ఉపాధి కల్పించబడుతుంది**

**రాష్ట్రంలో క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహిస్తూ, తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలబెట్టేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుంది**

**గత ఏడాది దావోస్‌లో జరిగిన రూ.40 వేల కోట్ల పెట్టుబడుల రికార్డును ఈ ఒప్పందం సమం చేసిందని ముఖ్యమంత్రి హర్షం వ్యక్తం**

**ఈ ప్రాజెక్టు తెలంగాణలోనే కాకుండా దేశవ్యాప్తంగా కూడా గ్రీన్ ఎనర్జీ రంగంలో ప్రధాన ఆకర్షణగా నిలుస్తుందని ధీమా వ్యక్తం**

**తెలంగాణ ప్రభుత్వంతో భాగస్వామ్యం పంచుకోవడం తమకు గర్వకారణం..రాష్ట్రంలో ఇంత భారీ పెట్టుబడుల ఒప్పందం సాధించడం రాష్ట్ర ప్రభుత్వ కృషి ఫలితం**

**తెలంగాణ ప్రభుత్వం సుస్థిర ఇంధన వృద్ధికి కట్టుబడి ఉండగా, సన్ పెట్రో కెమికల్స్ వంటి సంస్థల భాగస్వామ్యం కీలక పాత్ర**

**ఈ ఒప్పందంతో రాష్ట్రం సాధించిన విజయాలు దావోస్ వేదికపై మరింత వెలుగులోకి వచ్చాయి**

**హైదరాబాద్ :** దావోస్ వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ వేదికపై తెలంగాణ మరో సారి భారీ పెట్టుబడులను ఆకర్షించి కొత్త రికార్డు సాధించింది. ఇంధన రంగంలో ప్రముఖ సంస్థ సన్ పెట్రో కెమికల్స్ రాష్ట్రంలో రూ.45,500 కోట్ల పెట్టుబడులకు అవగాహన ఒప్పందంపై (ఎంవోయూ) సంతకం చేసింది. ఈ ఒప్పందం ద్వారా నాగర్ కర్నూల్, మంచిర్యాల, ములుగు జిల్లాల్లో మూడు భారీ పంప్డ్ స్టోరేజీ హైడ్రో పవర్ ప్రాజెక్టులు ఏర్పాటు చేయనున్నారు. ఈ ప్రాజెక్టుల మొత్తం ఇంధన సామర్థ్యం 3,400 మెగావాట్లు. ఇవి 5,440 మెగావాట్ల సామర్థ్యంతో సోలార్ విద్యుత్తు ప్లాంట్లకు అనుసంధానం చేయబడతాయి.

**ఉద్యోగ అవకాశాలు...** ఈ ప్రాజెక్టుల నిర్మాణ దశలో సుమారు 7,000 మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అంచనా. ప్రాజెక్టులు పూర్తయ్యాక స్థానిక ప్రజలకు భారీ స్థాయిలో ఉపాధి కల్పించబడుతుందని అధికారులు పేర్కొన్నారు. సన్ పెట్రో కెమికల్స్ ఎండీ దిలీప్ సాంఘ్వీతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కీలక చర్చలు జరిపారు. ఈ చర్చల అనంతరం, ఎంవోయూపై సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి



జయేష్ రంజన్, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, మరియు ఇన్వెస్టిమెంట్ ప్రమోషన్ ప్రత్యేక కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ ఒప్పందం తెలంగాణ రాష్ట్ర చరిత్రలో మైలురాయిగా నిలుస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహిస్తూ, తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలబెట్టేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. గత ఏడాది దావోస్‌లో జరిగిన రూ.40 వేల కోట్ల పెట్టుబడుల రికార్డును ఈ ఒప్పందం సమం చేసిందని ముఖ్యమంత్రి హర్షం వ్యక్తం చేశారు. సన్ పెట్రో కెమికల్స్ మేనేజింగ్ డైరెక్టర్ దిలీప్ సాంఘ్వీ మాట్లాడుతూ, ఈ ప్రాజెక్టు తెలంగాణలోనే కాకుండా దేశవ్యాప్తంగా కూడా గ్రీన్ ఎనర్జీ రంగంలో ప్రధాన ఆకర్షణగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వంతో భాగస్వామ్యం పంచుకోవడం తమకు గర్వకారణమని తెలిపారు. రాష్ట్రంలో ఇంత భారీ పెట్టుబడుల ఒప్పందం సాధించడం రాష్ట్ర ప్రభుత్వ కృషి ఫలితమని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఈ ఒప్పందం రాష్ట్ర యువతకు ఉపాధి కల్పనతో పాటు, పారిశ్రామికంగా రాష్ట్రాన్ని ముందుకు నడిపించే ప్రాధాన్యత కలిగి ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వం సుస్థిర ఇంధన వృద్ధికి కట్టుబడి ఉండగా, సన్ పెట్రో కెమికల్స్ వంటి సంస్థల భాగస్వామ్యం ఈ లక్ష్య సాధనలో కీలక పాత్ర పోషించనుంది. ఈ ఒప్పందంతో రాష్ట్రం సాధించిన విజయాలు దావోస్ వేదికపై మరింత వెలుగులోకి వచ్చాయి.

## దేశంలో స్టీల్ ఉత్పత్తి పెంచాలనేదే ప్రధాని మోదీ లక్ష్యం..!!

**(మొదటిపేజి తరువాయి)** లేకపోయినా వైజాగ్ స్టీల్ లాభాల్లో నడిచిన రోజులు ఉన్నాయి. దేశంలోని జిందాల్, జేఎస్‌డబ్ల్యూ వంటి ప్లాంట్‌లకూ సొంత గనులు లేవు.. అయినా లాభాల్లో ఉన్నాయి. సొంత గనులు ఉంటే నష్టాలు రావనేది వాస్తవం కాదు” అని శ్రీనివాసవర్మ అన్నారు.

## కాగ్నిజెంట్ నుంచి త్వరలో ఏపీకి గుడ్ న్యూస్

**(మొదటిపేజి తరువాయి)** కోరారు. ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి వాటిలో హైస్కిల్డ్ వర్క్ ఫోర్స్‌ను తయారుచేయడానికి ఏపీ ప్రభుత్వంతో భాగస్వామ్యం వహించాలని లోకేశ్ విజ్ఞప్తిచేశారు. కాగ్నిజెంట్ టెక్నాలజీస్‌లో పనిచేస్తోన్న 80వేలమంది ఉద్యోగులను టైర్ -1 నుంచి టైర్ -2 నగరాలకు మార్చేందకు ప్రణాళికలు ప్రకటించామని కాగ్నిజెంట్ సీఈవో రవికుమార్ తెలిపారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలపై త్వరలోనే సానుకూల నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు.

## అత్యం మైనింగ్ పైత్యం..!





**(మొదటిపేజి తరువాయి)** అనుమతులను రద్దు చేయాలని ప్రజా సంఘాలు నుంచి ఎప్పటినుంచో డిమాండ్లు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా అత్యం మైనింగ్ యాజమాన్యానికి ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధుల మద్దతు పూర్తిగా ఉన్నట్లు ఆంోపణలు వినిపిస్తున్నాయి. దీనిలో భాగంగా కొన్ని రాజకీయ పార్టీల నాయకులు నోరు మెదపడం లేదు.అందుకు తార్కాణంగా రైతులు, ప్రజాసంఘాల నాయంకులు మైనింగ్ అనుమతులు రద్దు చేయాలని ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసి మొరపెట్టుకున్న అధికారులు సరైన చర్యలు చేపట్టడం లేదు.కేవలం క్వారి మైనింగ్ ప్రాంతాన్ని పరిశీలించి మమ అనిపిస్తున్నారు.అయితే ఈ సమస్య పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, పర్యావరణం, అటవీ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖలకు మంత్రి మరియు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అయినటువంటి కె.పవన్ కళ్యాణ్ దృష్టికి వెళ్లినట్లు సమాచారం వినబడుతుంది.అలాగే అత్యం మైనింగ్ ఆదాయం పై ఐటీ శాఖ దృష్టి సారించాలని ప్రజా సంఘాల నాయకులు కోరుతున్నారు.

## పోలవరంలో మంత్రి నిమ్మల రామానాయుడు పర్యటన..

**పోలవరం ప్రాజెక్టు డయా ఫ్రం వాల్ పనులను పరిశీలించారు మంత్రి నిమ్మల రామానాయుడు. డయా ఫ్రం వాల్ నిర్మాణ పనులుసగం పూర్తవ్వగానే, ఈసిఆర్ఎఫ్ డ్యాం పనులు కూడా మొదలుపెడతామని చెప్పారు. ఏడేళ్ళ క్రితం పోలవరం నిర్వాసితులకు 800 కోట్లు పరిహారం అందించిన చంద్రబాబే మరలా ఇప్పుడు మరో 1000 కోట్లు పరిహారం అందించారన్నారు.**

పోలవరం ప్రాజెక్టు అనుకున్న షెడ్యూల్ కల్లా పూర్తి చేస్తామన్నారు మంత్రి నిమ్మల రామానాయుడు. గురువారం ప్రాజెక్టు సైట్‌లో డయాఫ్రం వాల్ పనులను పరిశీలించిన



నిమ్మల... ఈ పనులు సగం పూర్తవగానే ECRF డ్యామ్ పనులు కూడా మొదలుపెడతామన్నారు. గతంలో 18 నెలలు కష్టపడి తమ హయాంలో డయాఫ్రమ్ వాల్ నిర్మిస్తే.. జగన్ పాలనలో ఆ కష్టమంతా నాశనమైందన్నారు. ఇప్పుడు కొత్త డయాఫ్రమ్ వాల్ నిర్మాణంతో వెయ్యి కోట్లు అదనపు భారం పడుతోందన్నారు. పోలవరం నిర్వాసితులకు 800 కోట్లుకు పైగా పరిహారం అందించిన చంద్రబాబే.. మళ్లీ మరో వెయ్యి కోట్లు నిర్వాసిత కుటుంబాలకు అందిస్తున్నారని చెప్పుకొచ్చారు. పరిహారం విషయంలో జగన్ మాటలతో గిరిజనుల్ని మోసం చేశారన్నారు.ఇప్పుడు నిర్వాసితులకు న్యాయం జరిగేలా చూస్తేనే.. సమాంతరంగా పునరావాస కాలనీలు సైతం పూర్తి చేస్తామన్నారు. పోలవరంలో ప్రాజెక్ట్ ప్రాంతంలో జరుగుతున్న పనుల పరోగతిపై అధికారులతో మాట్లాడారు మంత్రి నిమ్మల రామానాయుడు. ఇప్పటికే ఒక కట్టర్‌తో డయాఫ్రం వాల్ పనులు మొదలయ్యాయని, ఈ నెలాఖరుకు రెండో కట్టర్ రంగంలోకి దిగుతుందని అధికారులు చెప్పారు. డిసెంబరు నాటికి డయాఫ్రం వాల్ పూర్తి చేస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ప్రణాళిక ప్రకారం పనులు కొనసాగించి 2027 నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తిచేస్తామని నిమ్మల స్పష్టం చేశారు.

# ఈ సారి భారతరత్న దక్కేది ఎవరికి?

### రేసులో ముందున్న ఆ ఇద్దరు..!

**(మొదటిపేజి తరువాయి)** మహారాష్ట్ర కేబినెట్ తీర్మానం కూడా చేసింది. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గత ఏడాది డిసెంబరు 26న కన్నుమూశారు. ఆయనకు భారత రత్న ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీతో పాటు కొందరు ఎన్డీయే భాగస్వామ్య పార్టీలు కూడా కోరుతున్నాయి. మన్మోహన్ సింగ్‌కు ఢిల్లీలో స్మృతి స్థల్ నిర్మించాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. దీనితో పాటు మన్మోహన్ సింగ్‌కు భారతరత్న ఇస్తే ఆశ్చర్యపోనక్కర్లేదని ఢిల్లీ వర్గాల సమాచారం. కాంగ్రెస్‌తో సుదీర్ఘ అనుబంధం కలిగిన మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీకి 2019లో భారత రత్న ఇచ్చిన మోదీ సర్కారు.. 2024లో మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు ఈ అత్యున్నత పురస్కారాన్ని ప్రకటించడం విశేషం.

**భారతరత్న రేసులో ఎన్టీఆర్ కూడా..** కాగా టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీ రామారావుకు భారతరత్న ఇవ్వాలని టీడీపీ బలంగా కోరుతోంది. ఎన్టీఆర్‌కు భారతరత్న వస్తుందని ఇటీవల ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ఆశాభావం వ్యక్తంచేశారు. ప్రస్తుత ఎన్డీయే ప్రభుత్వంలో టీడీపీ కీలకంగా ఉంది. ఎన్టీఆర్‌కు భారతరత్న సాధించేందుకు టీడీపీ నేతలు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే దళిత్ ఐకన్, బీఎస్పీ వ్యవస్థాపకుడు కాన్షీ రామ్‌కు భారతరత్న ఇవ్వాలన్న డిమాండ్ కూడా ఎప్పటి నుంచో




ఉంది. గతంలో చాలాసార్లు బీఎస్పీ అధినేత్రి, యూపీ మాజీ సీఎం మాయావతి ఈ డిమాండ్‌ను కేంద్రం ముందుంచారు. అలాగే సమాజ్‌వాది పార్టీ వ్యవస్థాపకుడు ములాయం సింగ్ యాదవ్, వీర్ సావర్కర్, జ్యోతిరావ్ పూలే, సావిత్రిబాయ్ పూలె, బీహార్ తొలి సీఎం శ్రీకృష్ణ సింగ్, బీపీ మండల్, ఒడిశా మాజీ సీఎం బీజూ పట్నాయక్ తదితరులు కూడా భారతరత్న రేసులో ఉన్నారు. ఈ సారి మూడు లేదా నాలుగురికి కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించే అవకాశమున్నట్లు తెలుస్తోంది. రిపబ్లిక్ డేకి ముందు లేదా ఆ తర్వాత దీనికి సంబంధించి ప్రకటన వచ్చే అవకాశమున్నట్లు సమాచారం. ఢిల్లీ అసెంబ్లీకి ఫిబ్రవరి 5న ఎన్నికల ఉండటంతో.. ఆ తర్వాత భారతరత్న పురస్కారాలను ప్రకటించే అవకాశమున్నట్లు తెలుస్తోంది.

**2024లో అత్యధికంగా ఐదుగురికి..** కాగా గత ఏడాది (2024) ఐదుగురు ప్రముఖులకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించింది. బీహార్ మాజీ సీఎం కర్పూరీ ఠాకుర్, బీజేపీ అగ్రనేత ఎల్కే అద్వానీ, మాజీ ప్రధానులు పీవీ నరసింహారావు, చౌదరీ చరణ్ సింగ్ వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్‌లకు భారత రత్న ప్రకటించారు. తొలిసారిగా ఒక సంవత్సరంలో ఎక్కువ మందికి భారతరత్న ప్రకటించడం విశేషం. గతంలో 1999లో నలుగురికి భారత రత్న ప్రదానం చేయడమే ఇప్పటి వరకు గరిష్ఠంగా ఉంది. 1954 నుంచి ఇప్పటి వరకు భారత రత్న పురస్కారం జాబితాలో చోటు దక్కించుకున్న వారి సంఖ్య 53కు చేరింది.

## దావోస్‌లో 10 సంస్థలతో ఒప్పందం..

### తెలంగాణకు రూ.1.32 లక్షల కోట్ల పెట్టుబడులు

**దావోస్:** తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడులే లక్ష్యంగా దావోస్ వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి బృందం.. వివిధ సంస్థలతో వరుసగా సమావేశాలు నిర్వహించింది. ఇప్పటికే 10 సంస్థలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు దావోస్ వేదికగా ఎంవోయూ చేసుకున్నాయి. ఈ పది సంస్థల ద్వారా రాష్ట్రంలో రూ.1.32 లక్షల కోట్లు పెట్టుబడులు రానున్నాయి. కొత్త ఒప్పందాలతో 46 వేల మందికి ఉద్యోగ అవకాశాలు లభించే అవకాశం ఉంది. గత ఏడాదితో పోలిస్తే ఈసారి రాష్ట్రానికి పెట్టుబడులు మూడింతలు పెరిగాయి.

అమెజాన్ వెబ్ సర్వీసెస్ – రూ.60 వేల కోట్లు
మేఘా ఇంజినీరింగ్ సంస్థ – రూ.15 వేల కోట్లు
హెచ్‌సీఎల్ సంస్థ – రూ.10 వేల కోట్లు
జేఎస్‌డబ్ల్యూ – రూ.800 కోట్లు
విప్రో – రూ.750 కోట్లు
రూ.500 కోట్లతో స్కైరూట్ ఏరోస్పేస్ తయారీ, పరీక్షా కేంద్రం
రూ.15 వేల కోట్ల ప్రాజెక్టులకు టిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్స్ ఎంవోయూ
అమెరికా సంస్థ ఉర్స్ క్లస్టర్స్ రూ.5 వేల కోట్ల పెట్టుబడికి ఒప్పందం
రూ.7వేల కోట్ల పెట్టుబడికి మైత్రా గ్రూప్ ఎంవోయూ

## తెలంగాణతో అమెజాన్ భారీ ఒప్పందం..

### రూ.60,000 కోట్ల పెట్టుబడులతో అతిపెద్ద డేటా సెంటర్!

**దావోస్‌లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం పర్యటన కొనసాగుతోంది. పారిశ్రామిక రంగంలో తెలంగాణ ఎదుగుతోందన్నారు మంత్రి శ్రీధర్‌బాబు. ఐటీలో అగ్రగామిగా అవతరిస్తుందని, వ్యవసాయం, డెయిరీలో ఎంతో స్కోప్ ఉందంటున్నారు. దావోస్ వేదికగా తెలంగాణకు పెట్టుబడుల వరద పారుతోంది. దావోస్, సింగపూర్ డీల్స్‌తో సుమారు లక్ష కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చాయి**

పెట్టుబడుల సాధనలో దూసుకుపోతోంది తెలంగాణ రాష్ట్రం. దావోస్ వేదికగా తెలంగాణకు పెట్టుబడుల వరద పారుతోంది. దావోస్, సింగపూర్ డీల్స్‌తో సుమారు లక్ష





కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చాయి. ఈ క్రమంలోనే తెలంగాణ ప్రభుత్వం దావోస్ వేదికపై మరో భారీ విజయాన్ని నమోదు చేసింది. ప్రపంచ ఆర్థిక వేదిక సమావేశాల్లో భాగంగా, అమెజాన్ వెబ్ సర్వీసెస్ కంపెనీతో రూ.60,000 కోట్ల పెట్టుబడి ఒప్పందం కుదిరింది. ఈ పెట్టుబడితో హైదరాబాద్‌ను దేశంలోనే డేటా సెంటర్ల ప్రధాన కేంద్రంగా అభివృద్ధి చేయాలని అమెజాన్ లక్ష్యంగా పెట్టుకుంది. దావోస్‌లో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం నేతృత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు అమెజాన్ వెబ్ సర్వీసెస్ గ్లోబల్ పబ్లిక్ పాలసీ వైస్ ప్రెసిడెంట్ మైఖేల్ పుంకెతో సమావేశమయ్యారు. ఈ చర్చల అనంతరం, భారీ పెట్టుబడుల ప్రణాళికను ప్రకటించారు. అమెజాన్ ఇప్పటికే 2030 నాటికి తెలంగాణలో 4.4 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధమైంది. రాష్ట్రంలో మూడు డేటా సెంటర్లను అభివృద్ధి చేసిన ఈ సంస్థ, అవి విజయవంతంగా నిర్వహణలో ఉన్నాయి. ఇప్పుడు కొత్తగా ప్రకటించిన రూ.60,000 కోట్ల పెట్టుబడి ప్రణాళిక డేటా సెంటర్ల విస్తరణలో మరింత ముందడుగు వేయనుంది. ఈ డేటా సెంటర్లు ఆధునిక అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ క్లౌడ్ సేవలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. దేశీయ, అంతర్జాతీయ సంస్థలకు ఈ సదుపాయాలు అవసరాలను తీర్చడంలో మద్దతు అందిస్తాయి. అమెజాన్ విస్తరణకు అవసరమైన భూమిని కేటాయించాలని సంస్థ ప్రభుత్వం ముందుపెట్టగా, తెలంగాణ ప్రభుత్వం దీనికి తక్షణమే అంగీకారం తెలిపింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, అమెజాన్ వంటి దిగ్గజ కంపెనీలు ఇలాంటి భారీ పెట్టుబడులకు ముందుకు రావడం తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న ప్రగతిశీల నిర్ణయాలకు నిదర్శనం. ఈ ఒప్పందం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు మేలుకొలుపుగా మారనుంది” అని తెలిపారు. ఐటీ మంత్రి డి. శ్రీధర్ బాబు ఈ సందర్భంగా మాట్లాడుతూ, హైదరాబాద్ ప్రస్తుతం డేటా సెంటర్ల ప్రధాన కేంద్రంగా మారుతోంది. ఈ ఒప్పందం తెలంగాణ ఐటీ రంగాన్ని మరింత ముందుకు తీసుకెళ్లనుంది అని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం పెట్టుబడిదారులకు అందిస్తున్న మద్దతు, సమర్ధవంతమైన పాలన విధానాలు రాష్ట్రాన్ని ఐటీ రంగంలో అగ్రగామిగా నిలిపే దిశగా ముందుకు తీసుకెళ్తున్నాయి.

### అకస్మాత్తుగా క్లాస్ నుండి బయటకు వచ్చిన విద్యార్థి..

## మూడవ అంతస్తు నుండి దూకాడు!

**అనంతపూర్ జిల్లాలో ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య తీవ్ర కలకలం సృష్టిస్తోంది. అందరు చూస్తుండగానే విద్యార్థి చరణ్ ఆత్మహత్య చేసుకున్న తీరు అందరిని కలచివేసింది. ఈ హృదయ విదారక ఘటన కాలేజీ సెక్యూరిటీ కెమెరాలో రికార్డయింది. క్లాస్ రూమ్‌లో నుంచి సరదా బయటకు నడుచుకుంటూ వచ్చిన విద్యార్థి, మూడవ అంతస్తు పైనుంచి దూకాడు.**

అనంతపురం జిల్లాలో ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య కలకలం రేపుతుంది. ఇంటర్ ఫస్ట్ ఇయర్ చదువుతున్న చరణ్ సడెన్‌గా కాలేజ్ బిల్డింగ్‌పై నుంచి దూకేశాడు. క్లాస్ రూం నుంచి బయటకు వచ్చి.. అంతా చూస్తుండగానే మూడో అంతస్తు రెయిలింగ్ నుంచి కిందకు దూకాడు. తీవ్రంగా గాయపడ్డ అతడిని ఆసుపత్రికి తరలిస్తుండగానే మార్గం మధ్యలోనే ప్రాణాలు కోల్పోయాడు.




అయితే విద్యార్థి ఆత్మహత్యకు కారణాలు ఇంకా తెలియలేదు. విషయం తెలుసుకున్న విద్యార్థి సంఘాలు కాలేజ్ ఎదుట ఆందోళనను నిర్వహించాయి. ఇంటర్ విద్యార్థి చరణ్ ఆత్మహత్య చేసుకున్న తీరు అందరిని కలచివేసింది. ఈ హృదయ విదారక ఘటన కాలేజీ సెక్యూరిటీ కెమెరాలో రికార్డయింది. ఓ ప్రైవేట్ కాలేజీకి చెందిన విద్యార్థి ఉదయం 10:15 గంటల సమయంలో అకస్మాత్తుగా తరగతి మధ్యలో బయటకు వచ్చి ఈ చర్యకు పూనుకున్నాడు. విద్యార్థి క్లాస్ రూమ్ నుంచి బయటకు వచ్చిన తర్వాత భవనం అంచుపై నుంచి దూకినట్లు సీసీటీవీ ఫుటేజీలో కనిపించింది. ఘటన జరిగిన సమయంలో క్లాస్‌లో పాఠాలు జరుగుతున్నాయి. ఆ విద్యార్థి ఎలాంటి కమ్యూనికేషన్ లేకుండా క్లాస్ నుంచి వెళ్లిపోయినట్లు వీడియోలో స్పష్టంగా కనిపించింది. ఆ తర్వాత నేరుగా భవనం అంచుకు చేరుకుని మూడో అంతస్తు నుంచి కిందకు దూకాడు. విద్యార్థి ఈ చర్య పాల్పడ్డ వెంటనే, అతని సహవిద్యార్థులు బయటికి పరిగెత్తారు. హుటాహుటీన విద్యార్థి చరణ్‌ను ఆసుపత్రికి తరలించేందుకు ప్రయత్నించారు.

## లోకేష్ పుట్టినరోజున కేక్ కటింగ్ దుప్పట్లు పంపిణి

**పెడన జనవరి 23 సూర్య న్యూస్** ఇలాంటి పుట్టినరోజులు మరిఎన్నెన్నో చేసుకోవాలని, యువ నాయకుడు నారాలోకేష్ కు స్థానిక ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసుకుంటున్నానన్నారు. గురువారం ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు పుట్టినరోజులు శుభాకాంక్షలు తెలియజేస్తూ, బంటుమిల్లి లోనే లక్ష్మీపురం రోడ్డు సెంటర్లో కేక్ కటింగ్ చేసి నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత మాట్లాడుతూ యువ గళం పేరుతో రాష్ట్రమంతా తిరిగి పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిన నారా లోకేష్ రానున్న రోజుల్లో ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో చేసుకోవాలని, తెలుగుదేశం పార్టీని ముందు నడపాల్సిన నాయకుడు నారా లోకేష్ అన్నారు. ఐటీ పరంగా విద్యా పరంగా రెండు శాఖలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని, పెరుగైన సేవలు అందిస్తున్న నాయకుడు లోకేష్ అన్నారు. విద్యా వ్యవస్థలో పెను మార్పులు తీసుకొచ్చి ప్రతిష్టమైన విద్యారంగాన్ని ప్రతి ఒక్క విద్యార్థి చదువుకునేలా చర్యలు తీసుకుంటున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. లోకేష్ పుట్టినరోజు సందర్భంగా పెద్ద కేకను కటింగ్ చేశారు 80 మంది వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బంటుమిల్లి పార్టీ మండల అధ్యక్షుడు కూనపరెడ్డి వీరబాబు, డి సి చైర్మన్ బొర్రా కాశీ విశ్వేశ్వర రావు, మండల పార్టీ యూత్ అధ్యక్షుడు వన్నంరెడ్డి కొండ, మల్లేశ్వరం ఎంపిటిసి, బంటుపల్లి పార్టీ అధ్యక్షుడు రంగనాథ్, ఇల్లూరి లీలా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.





## బీజేపీ ఆధ్వర్యంలో నేతాజీకి నివాళి



**జగ్గయ్యపేట జనవరి23 సూర్య న్యూస్** బీజేపీ పట్టణ అధ్యక్షులు యాపంగు రాజా ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు,కార్యకర్తలు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128 జయంతి సందర్భంగా పట్టణ సమీపంలోని విశాఖ స్టీల్ ప్లాంట్లో ఉన్న నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూల మాలలు వేసి ఆ మహనీయునికి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు అన్నెపాగ శ్రీకాంత్ మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ జయంతిని పరాక్రమ దివస్ గా జరుపుకుంటున్నామని చంద్రబోస్ దేశ స్వాతంత్రం కోసం పోరాడిన తీరును ప్రతి ఒక్క యువత గుర్తు చేసుకోవాలని, యువత వారిని ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లాలని అన్నారు. జగ్గయ్యపేట పట్టణ ప్రధాన కార్యదర్శి షణ్ముఖ,సుభాని,కరుణ్ చంద్ తదితరులు పాల్గొన్నారు.

## మరణమే లేని మహనీయుడు నేతాజీ

**ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య**

**జగ్గయ్యపేట జనవరి23 సూర్య న్యూస్ :** మరణమే లేని మహనీయుడు నేతాజీ అంటూ స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్(తాతయ్య) కొనియాడారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి శాసనసభ్యులు శ్రీరాం తాతయ్య ,స్థానిక నాయకులతో కలిసి నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తాతయ్య మాట్లాడుతూ జననం తప్ప మరణం లేని మహనీయుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్, దేశ స్వాతంత్రం కోసం ఆయన చేసిన సేవలు స్ఫూర్తి దాయకమని అన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్వతంత్ర భారత సమరంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. ఆజాద్ హింద్ ఫౌజ్' ఏర్పాటు చేయడంతో అంతర్జాతీయ స్థాయిలో నేతాజీకి ప్రత్యేక గుర్తింపు వచ్చిందన్నారు. నేతాజీ సైన్యం జపాన్ మద్దతుతో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిందని వెల్లడించారు. నీ రక్తాన్ని నాకు ఇవ్వు, నీకు నేను స్వేచ్ఛ ఇస్తా అంటూ నేతాజీ ఇచ్చిన నినాదం దేశ స్వాతంత్ర పోరాటాన్ని మలుపు తిప్పిందన్నారు. దేశం కోసం తన జీవిత సర్వస్వాన్ని ధారబోసిన మహానాయకుడు నేతాజీ అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేక వెంకటేశ్వర్లు, పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మైనేని రాధాకృష్ణ, 22వ వార్డు కౌన్సిలర్ గొట్టే నాగరాజు, నీటి సంఘం మాజీ అధ్యక్షులు యానాల గోపీచంద్, కాసినీడి బుజ్జిబాబు, గుమ్మ వెంకటేష్, ఏలూరి క్రాంతి, బసవయ్య,సలీం, సుబ్బు తదితరులు పాల్గొన్నారు.



## జనయేత్రి ఫౌండేషన్ కార్యాలయంలో సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

**మిర్యాలగూడ టౌన్ జనవరి 23 సూర్య న్యూస్ :** పట్టణంలోని జనయేత్రి కార్యాలయంలో జనయేత్రి ఫౌండేషన్ చైర్మన్ డా.మునీర్ అహ్మద్ షరీఫ్ ఆధ్వర్యంలో భారత స్వాతంత్ర్య సమరయోధుడు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ కుటుంబ సభ్యులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మునీర్ అహ్మద్ షరీఫ్ మాట్లాడుతూ ఒకవైపు గాంధీజీ, కొందరు నాయకులు అహింసావాదం తోనే స్వరాజ్యం సిద్ధిస్తుందని నమ్మి పోరాటం సాగిస్తే నేతాజీ చంద్ర బోస్ మాత్రం సాయుధ పోరాటం ద్వారా ఆంగ్లేయులను దేశం నుంచి తరిమి కొట్టవచ్చునని నమ్మి, ఆచరణలో పెట్టిన వాడుగాంధీతో సిద్ధాంత పరమైన అభిప్రాయ భేదాల వలన ఆ పదవికి రాజీనామా చేశాడు. ఆల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్, ఆల్ ఇండియా యూత్ లీగ్ అనే రాజకీయ పార్టీని కూడా స్థాపించాడు. ఆజాద్ హింద్ ఫౌజ్ స్థాపించారు. 1920 లో బోస్ భారతీయ సివిల్ సర్వీసు పరీక్షలకు హాజరై అందులో నాలుగవ స్థానంలో నిలిచాడు. బోస్ ఆగష్టు 18,1945లో తైవాన్ మీదుగా టోక్యోకు ప్రయాణిస్తుండగా విమాన ప్రమాదంలో మరణించారని అంటారు. కానీ నేతాజీ సుభాష్ చంద్రబోస్ జననం తప్ప మరణం లేని స్వాతంత్ర సమరయోధుడు అన్నారు.




# నిరసనలు.. నిలదీతలు

**పథకాల ఎంపికకు అధికారుల గ్రామసభలు... అనర్హులకు చోటుకల్పించారంటున్న ప్రజలు.... అధికారుల తీరుపై లబ్ధిదారుల విమర్శలు**

**మణుగూరు జనవరి 23 సూర్య న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ మండలంలో గందరగోళంగా మారుతోంది. అర్హులను ఎంపిక చేసేందుకు నిర్వహిస్తున్న గ్రామసభల్లో అధికారులకు నిలదీతలు.. నిరసనలు తప్పడం లేదు. అర్హులందరికీ రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయభరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులను ఈనెల 26నుంచి అందిస్తామని ప్రకటించిన ప్రభుత్వం.. ఇందుకోసం అర్హుల జాబితాను క్షేత్రస్థాయిలో రూపొందించింది. వాటిని గ్రామసభల ద్వారా ప్రజలకు తమ పేర్లు జాబితాలో ఉన్నాయో లేదో తెలుసుకునేందుకు సభలు నిర్వహిస్తోంది. అయితే జాబితాలో అర్హులు కాకుండా.. అనర్హులకు చోటుకల్పించారంటూ ప్రజా పాలన గ్రామ సభల్లో ప్రజలు నిరసనలకు దిగుతున్నారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ మంగళవారం ప్రారంభమైన విషయం తెల్సిందే. తొలిరోజు అంతంత మాత్రంగా వ్యక్తమైన నిరసనలు గురువారం తీవ్రస్థాయికి చేరుతున్నాయి. రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మఇళ్లు, రేషన్ కార్డుల జాబితాలో తమ పేర్లు లేవంటూ ప్రజలు, ప్రజా సంఘాలు, వామపక్ష పార్టీల నాయకులు అధికారులను నిలదీస్తున్నారు. అధికారుల నిలదీత గ్రామాలు, మున్సిపల్ పరిధిలో సభలు నిర్వహిస్తున్న అధికారులకు ప్రజల నుంచి నిరసనలు వ్యక్తమవుతున్నాయి. దీంతో జాబితాలో పేర్లు లేనివారు. ఆందోళన చెందవద్దని, ప్రతిఒక్కరికీ పథకాలు అందిస్తామని అధికారులు పేర్కొంటున్నా నిలదీతలు మాత్రం తప్పడం లేదు. మండలంలోని సమితిసింగారం గ్రామ పంచాయితీలో రేషన్ కార్డులు, ఇందిరమ్మఇళ్ల జాబితాలో తమ పేర్లు లేవంటూ ప్రజలు ఆందోళనకు దిగారు. అలాగే చాలామంది జాబితాపై అభ్యంతరాలు వ్యక్తం చేశారు.






**గ్రామ సభల్లో ముఖ్యులుగా కాంగ్రెస్ నేతలు..** మండలంలో కాంగ్రెస్ నాయకులు ఏమి చెబితే అదే సంక్షేమ పథకాల జాబితా తయారు చేసి ప్రజా పాలన గ్రామసభల్లో చదువుతున్నారని ప్రతిపక్ష పార్టీల నేతలు ఆరోపిస్తున్నారు. ప్రతి గ్రామ సభల్లో కాంగ్రెస్ చోటమోటా నాయకులు అధికారుల పక్కన కూర్చోని వారి సైగలతో ప్రజా పాలన గ్రామసభలను శాసిస్తున్నారని ప్రతిపక్ష పార్టీల నాయకుల నుండి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజా ప్రతినిధులు కాలం ముగిసి సంవత్సరం కావస్తుండడంతో పంచాయితీలలో కాంగ్రెస్ చోటమోటా నాయకులు అధికారులపై కఱ్ఱపెత్తనం చేలాయిస్తున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ఎంపిక పారదర్శకంగా జరగాల్సిన జాబితా రాజకీయాలకు అనుగుణంగా జరుతుందని ప్రజా సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**జాబితాలో పేరు లేని వారు దరఖాస్తు చేసుకోండి..** ప్రజాపాలన గ్రామ సభల్లో మీ పేర్లు జాబితాలో లేని వారు దరఖాస్తు చేసుకోవాలని అధికారులు చెబుతున్నారు. దీనితో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఎన్నిసార్లు దరఖాస్తుచేసుకోమంటారని నిలదీస్తున్నారు. తమకు ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా ఇవ్వాలని ఇప్పటికే ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్నామని, ఇప్పుడు మళ్లీ దరఖాస్తు చేసుకోవడమేంటని అధికారులను ప్రజలు నిలదీస్తున్నారు. అప్పుడే దరఖాస్తులు ఇచ్చినా.. ఇప్పుడూ తయారు చేసిన జాబితాలో పేర్లు ఎందుకు రాలేదని ప్రశ్నిస్తున్నారు. పేర్లు లేకుంట మళ్లీ దరఖాస్తు చేసుకోవడమేంటని ప్రశ్నించారు. పలు గ్రామాలు, మున్సిపాలిటీల్లోనూ ఇలాంటి అభ్యంతరాలే వ్యక్తమవుతున్నాయి. కొన్నిచోట్ల గ్రామ, వార్డు సభలపై ప్రచారం లేకపోవడంతో లబ్ధిదారుల ఎంపిక విషయమే గ్రామస్తులకు తెలియకుండాపోతోంది. మరికొన్ని గ్రామాల్లో అధికారులు షెడ్యూల్ ఇచ్చినప్పటికీ గ్రామీణ ప్రాంతప్రజల్లో అవగాహన లేక గ్రామసభలకు హాజరు కావడం లేదని సమాచారం.

## గుంతకల్లు బూత్ కమిటీ వింగ్ అధ్యక్షులుగా మౌల నియామకం



**గుంతకల్లు జనవరి 23 సూర్య న్యూస్ :** అనంతపురం జిల్లా గుంతకల్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంతకల్లు అసెంబ్లీ నియోజకవర్గ అనుబంధ విభాగాల అధ్యక్షులను నియమిస్తూ వైసిపి కేంద్ర పార్టీ కార్యాలయం నుంచి ప్రకటన విడుదల అయింది గుంతకల్లు నియోజకవర్గ బూత్ కమిటీస్ వింగ్ అధ్యక్షులుగా గుంతకల్లుకు చెందిన మైనారిటీ నాయకుడు మౌలాను నియమిస్తూ ఉత్తర్వులను జారీ చేశారు. అనంతరం మౌలా మాట్లాడుతూ తన పై విశ్వాసంతో తనకు ఇచ్చిన బాధ్య తలను సమర్థవంతంగా నిర్వర్తిస్తానన్నారు. ఈ సందర్భంగా మాజి సీఎం జగన్ మోహన్ రెడ్డి కి ,అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి కి ,గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి కి మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ నైరుతి రెడ్డి కి మంజునాథ్ రెడ్డి కి మౌల ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

### ప్రమాద స్థలాలను పరిశీలించిన మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాజబాబు, పట్టణ సిఐలు మనోహర్, మస్తాన్

**గుంతకల్లు జనవరి 23 సూర్య న్యూస్ :** జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా గుంతకల్లు పట్టణ శివారు ప్రాంతాల్లోని ప్రమాద స్థలాలను గుంతకల్లు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ నీలం వెంకట రాజబాబు, గుంతకల్లు పట్టణ సిఐలు బి.మనోహర్, ఏపీ.మస్తాన్ పరిశీలించారు. గురువారం గుంతకల్లు పట్టణం నుండి ఉరవకొండ కు వెళ్లే రహదారిలో కొనకొండ్ల రైల్వే గేటు దగ్గర మరియు శ్రీ వివేకానంద ఎంబీఏ, ఎంసీఏ కళాశాల సమీపంలోని మారెమ్మ గుడి సమీపంలో మరియు గుంతకల్లు శివారులోని చిప్పగిరి వెళ్లే రోడ్డులో ఉన్న వాటర్ ట్యాంక్ సమీపంలో తరచూ ప్రమాదాలు జరిగే ప్రదేశాలుగా అధికారులు గుర్తించారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాజాబాబు మాట్లాడుతూ ఉరవకొండ, ఆలూరు వెళ్లి వాహనదారులు ముఖ్యంగా ప్రయాణీకులతో వెళ్లే వాహనదారులందరూ ఈ ప్రాంతాలలో తగిన జాగ్రత్తలు తీసుకొని జాగ్రత్తగా ప్రయాణం చేయాలని ప్రయాణికులను సురక్షితంగా గమ్య స్థానాలకు చేర్చాలని తెలియజేశారు. మద్యం సేవించి వాహనాలు నడపడం అతివేగంగా వెళ్లడం వలన ప్రమాదాలు అధికమవుతున్నాయని అన్నారు. జాతీయ వారోత్సవాలకు సందర్భంగా ప్రమాదాల నివారణ కోసం రోడ్డు రవాణా శాఖ, పోలీస్ శాఖ ఉమ్మడిగా ప్రమాదాల నివారణ కోసం ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రవాణా సిబ్బంది, గుంతకల్లు పట్టణ ఎస్ఐలు వారి సిబ్బంది పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాలతో ఘనంగా యువనేత నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలు

**జన్మదిన కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన 8 మండలాల నాయకత్వం**

**ఉదయగిరి జనవరి 23 సూర్య న్యూస్ :** ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి ఐటి విద్యాశాఖ మంత్రి యువ నేత నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలను ఉదయగిరి నియోజకవర్గంలోని ఎనిమిది మండలాలలో మండల నాయకత్వం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ నాయకత్వంలో గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు జన్మదిన కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కేకును ఒకరికొకరు తినిపించుకున్నారు. తెలుగుదేశం జిందాబాద్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువనేత నారా లోకేష్ బాబు నాయకత్వం వర్ధిల్లాలి, ఉదయగిరి ముద్దుబిడ్డ, ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా టిడిపి నేతలు మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ కష్టకాలంలో ఉన్న పరిస్థితుల్లో యువ గళం పేరుతో పాదయాత్రను పూరించి టిడిపి నాయకుల్లో కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపి దిగ్విజయంగా పాదయాత్రను పూర్తి చేసిన నేత మన యువ నాయకుడు లోకేష్ బాబు అన్నారు. విజయం ఉన్న చోట కాకుండా అపజయం ఉన్నచోట విజయాన్ని సాధించిన నేతగా అభివర్ణించారు. ఐటి మరియు విద్యాశాఖ మంత్రిగా రాష్ట్రానికి విశిష్ట సేవలను అందిస్తున్న మంత్రి నారా లోకేష్ బాబు, భవిష్యత్తులో ఇంకా ఉన్నతమైన పదవులు అలంకరించి రాష్ట్రానికి దిశా దశ కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రోగులకు పండ్లు స్వీట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి నేతలు, మండల కన్వీనర్లు, ప్రధాన కార్యదర్శులు, పట్టణ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.







## మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు


**జగ్గయ్యపేట జనవరి23 సూర్య న్యూస్** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఐటి, విద్యా శాఖామాత్యులు నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా గురువారం జగ్గయ్యపేట పట్టణంలో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) నివాసంలో తెదేపా నేతలతో కలిసి ఎమ్మెల్యే కేక్ కటింగ్ చేసి జన్మదిన వేడుకలు ఘ నంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తోబాటుగా మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# కందల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు

**నాయుడుపేట జనవరి 23సూర్య న్యూస్** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను నాయుడుపేట అన్న క్యాంటీన్ నందు నాయుడుపేట పట్టణ అధ్యక్షుడు కందల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి వేనాటి సతీష్ రెడ్డి, నాయుడుపేట మండల అధ్యక్షుడు కామారెడ్డి అశోక కుమార్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి అనంతరం అన్న క్యాంటీన్ నందు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువ గళంలో అన్ని వర్గాల ప్రజలను మన్ననలు పొంది కూటమి గెలుపులో ముఖ్య పాత్ర పోషించి విజయానికి కారణమైన నారా లోకేష్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని అదేవిధంగా ఐటి శాఖ మంత్రిగా నారాయణ లోకేష్ మన ఆంధ్రప్రదేశ్ ను దేశంలోనే పారిశ్రామిక అభివృద్ధిలో ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చే విధంగా అహర్నిశలు కృషి చేస్తూ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో యువతలకు భవిష్యత్తు తరాలకి దిక్సూచిగా నారా లోకేష్ నిలబడ్డారని ఆయన నాయకత్వంలో మరిన్ని విజయాలు చేకూరుస్తూ ఈ కూటమి ప్రభుత్వం ప్రజలకు సంక్షేమము, అభివృద్ధి రెండు సమతుల్యంతో ప్రజలకు అందిస్తూ ముందుకు దూసుకుపోతుందని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో అత్తి కాయల సుబ్రహ్మణ్యం, గుంటూరు లక్ష్మయ్య, పుదురురత్నం, తెలుగు యువత రెహమాన్, సిరాజ్, సులేమాన్, సమీహుల్లా,జై ప్రకాష్,గంధాల చిట్టికందుకూరు కిషోర్,కరిముల్లా మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## వైయస్సార్సీపి ఐటి వింగ్ అధ్యక్షులుగా ఎం చంద్రశేఖర్ రెడ్డి

**తుగ్గలి జనవరి 23 సూర్య న్యూస్** పత్తికొండ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఐ టీ వింగ్ అధ్యక్షులుగా మండల కేంద్రమైన తుగ్గలి కి చెందిన ఎం చంద్రశేఖర్ రెడ్డి ను ఎంపిక



చేస్తూ వైఎస్ఆర్సిపి పార్టీ కేంద్ర కార్యాలయం గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. వైఎస్ఆర్సిపి ఐటి వింగ్ అధ్యక్షులుగా ఎన్నికైన ఎం చంద్రశేఖర్ రెడ్డి మండల కేంద్రమైన తుగ్గలి కు చెందిన మాజీ ఎమ్మెల్యే తమ్మారెడ్డి మనవుడు.ఈ సందర్భంగా ఎం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ తనకు పదవి ఇచ్చిన మాజీ ముఖ్యమంత్రి,వైయస్సార్ సిపి పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి కు విధేయుడుగా ఉంటూ వైఎస్ఆర్సిపి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అలాగే తనకు పదవి రావడానికి సహకరించిన జిల్లా వైసీపీ అధ్యక్షులు ఎస్ వి మోహన్ రెడ్డి కు, మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ కు,వైసిపి మండల వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తల కు ధన్యవాదాలు తెలియజేస్తున్నానని తెలిపారు.

## హేళన చెక్కిన శిల్పం నారా లోకేష్

**తనని తాను శిల్పంలా చెక్కుకోని ఎందరికో ఆదర్శంగా నిలిచాడు**

**కష్టాల్లో ఉన్న పార్టీని నాయకులు కార్యకర్తలకు యువగళం**

**పాదయాత్రతో వెన్నంటే ఉన్న నాయకులు లోకేష్**

**రాష్టాని పెట్టుబడులు తేవడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు,**

**మంత్రి లోకేష్ దావోస్ పర్యటన కొనసాగుతోంది**

**ఏపీ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**

**ఎన్టీఆర్ బ్యూరో జనవరి23సూర్య న్యూస్ :** కంచికచర్ల లో రాష్ట్ర వ్యాప్తంగా లోకేష్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు టీడీపీ నేతలు. ఆయా



నియోజకవర్గాల్లో కేక్ కటింగ్ చేసి, రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేశారు.ఎమ్మెల్యేల ఆధ్వర్యం లో లోకేష్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరుగుతు న్నాయి. ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గం కంచకచర్ల మండల కేంద్రంలో పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో ఏపీ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య 42 కేజీల భారీ కేక్ ను కట్ చేసి లోకేష్ కు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడపడమే ఆశయంగా లోకేష్ కష్టపడుతున్నారన్నారు. కార్యకర్తలను కుటుంబ సభ్యులుగా భావించి సంక్షేమ నిధి ఏర్పాటు చేసిన గొప్ప నాయకుడు లోకేష్" అంటూ కొనియాడారు. ముఖ్యంగా యువగళం అనే పాదయాత్ర ద్వారా కొన్ని వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసి ప్రజల్లో టిడిపిపై పట్టు ఏర్పడేలా చేశాడున్నారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో జరిగిన అన్యాయాలను ప్రశ్నిస్తూ, వారు అధికారంలోకి వస్తే ఏం చేస్తామో ప్రజలకు తెలియజేశారన్నారు. గ్రామ గ్రామంలో తిరుగుతూ ప్రజా సమస్యలు తెలుసుకున్న నాయకుడు లోకేష్ అని పేర్కొన్నారు. విద్యా వ్యవస్థలో లోకేష్ తెచ్చిన మార్పులు విద్యార్థుల భవితవ్యానికి దిక్సూచిలా మారాయన్నారు. ప్రస్తుతం మంత్రి నారా లోకేష్ దావోస్ పర్యటనతో రాష్ట్రానికి పెట్టుబడుల తేవడమే లక్ష్యంగా కొనసాగుతోందన్నారు.వివిధ కంపెనీల అధినేతలతో లోకేష్ భేటీ అవుతూ.. ఏపీలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా కోరుతున్నారన్నారు.

## ఘనంగా నారాలోకేష్ జన్మదిన వేడుకలు

**హిందూపురం జనవరి 23సూర్య న్యూస్** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు యువనేత నారా లోకేష్ జన్మదిన వేడుకలు స్థానిక ఎమ్మెల్యే కార్యాలయం నందు గురువారం



తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టి ఆనందాన్ని పంచుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శిగా నారా లోకేష్ పార్టీ పటిష్టత కోసం పనిచేశారని కార్యకర్తల సంక్షేమం కోసం ప్రత్యేక దృష్టి వహించి వారికోసం పార్టీ పదవులు నామినేట్ పదవుల్లో న్యాయం చేస్తున్నారని దేశంలోనే ఏ పార్టీకి లేనివిధంగా కోటి సభ్యత్వాలు చేయడంలో అయన సఫలీకృతులు అయ్యారని వారు పేర్కొన్నారు. యువ గళం పాదయాత్ర ఆంధ్ర రాష్ట్ర ప్రజల్లో ఒక చైతన్యం నింపిందని పార్టీ అధికారంలోకి రావడానికి యువ గళం కూడా ఒక కారణం అయిందని భవిష్యత్ తరాల నాయకుడు నారా లోకేష్ అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గత కార్యదర్శి సురేంద్ర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల మధ్యన ఘనంగా నారా లోకేష్

# జన్మదిన వేడుకలు

**గుంతకల్లు జనవరి 23 సూర్య న్యూస్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తనయుడు ఐటీ శాఖ మరియు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజును





పురస్కరించుకొని గుంతకల్లు పట్టణం లోని దోని ముక్కల రోడ్డు నందుగల కస్తూర్బా బాలికల పాఠశాల నందు నారా లోకేష్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో లోకేష్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం మరియు ఆయన సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి హాజరవడం జరిగింది.ఈ సందర్భంగా కస్తూర్బా పాఠశాల విద్యార్థినులు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కి నృత్యాలతో ఘనంగా స్వాగతం పలికి పాఠశాలలోకి ఆహ్వానించడం జరిగింది.ఈ సందర్భంగా చిన్నారులతో కేక్ కట్ చేసి ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం నారా లోకేష్ బాబు కి ఘనంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలపడం జరిగింది. అనంతరం పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్కులు,నోట్ పాడ్స్, పెన్నులు మరియు గ్లాసులు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గుంతకల్లు పట్టణ మండల కూటమి నాయకులు కార్యకర్తలు మరియు పాఠశాల యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

# వర్గ విభేదాలు మధ్యలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు..!

**పామిడి జనవరి 23 సూర్య న్యూస్** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుమారుడు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరపాలని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు నడుమ జరుపుకోవాలని అధిష్టానం ఆదేశిస్తే వర్గాల మధ్యలో ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. వివరాల్లోకి వెళితే నందమూరి తారక రామారావు విగ్రహం మాజి ఎమ్మెల్యే వర్గం నందమూరి తారక రామారావు విగ్రహం దగ్గర వేడుకలు జరుపుకుంటే గుమ్మునురు జయరాం ఆదేశాల మేరకు తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో జరుపుకున్నారు రాష్ట్రంలో కుటంమి ప్రభుత్వం ఏర్పడితే అందరికీ న్యాయం జరుగుతుందని కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేశారు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రూపు రాజకీయాలు ఉండకూడదని అందరూ పనిచేశారు దీనికి విరుద్ధంగా గుంతకల్లు నియోజకవర్గం మాత్రం వర్గాల మధ్యలో ఐటీ శాఖ మంత్రి నారా జన్మదినం జరుపుకుంటున్న కార్యకర్తలు ఎటుపోవాలో దిక్కుతోచిన పరిస్థితులు కార్యకర్తలు ఆరోపిస్తున్నారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీ కోసం ఎనలేని సేవ చేసి అధికారం వస్తే మంచి రోజులు వస్తాయని పనిచేశారు చివరకు కష్టపడిన వారికి గుర్తింపు లేకుండా పోయిందని





నందమూరి తారకరామా అభిమానులు గుసగుసలాడుతున్నారు ప్రభుత్వం వచ్చి సంవత్సరం కాగానే వర్గాలు బయటపడుతుండడంతో లేనిపోని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి ఒకపక్క పార్టీ స్థాపించినప్పటి నుండి జితేంద్ర గౌడ్ తెలుగుదేశం పార్టీలోనూ ఉన్న గతంలో వారు కార్యకర్తను పట్టించుకోలేదని టికెట్టు దక్కక పోయింది కానీ వారు శ్వాస ఉన్నంతవరకు తెలుగుదేశం పార్టీలోనే ఉంటారని వారి వర్గం యదేచ్చంగా చెబుతున్నారు అధిష్టానం ఆదేశిస్తే అందరూ కలిసికట్టుగా పనిచేసి ఎమ్మెల్యేగా గెలిపించాలని కూటమి నాయకులు ఆదేశించారు ఆదేశించిన వెంటనే ప్రతి ఒక్క కార్యకర్త పార్టీకి పనిచేసే గుమ్మనూరు జయరామ్ని గెలిపించారు గెలిచిన వెంటనే కొంతమంది నాయకులు లేనిపోని మాయమాటలు చెప్పి కార్యకర్తలకు జయరామ్ కుటుంబాన్ని దూరం చేశారని కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధ్యక్షుడు వెంకట శివ యాదవ్, రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, జిల్లా ఇన్చార్జి మంత్రి చర్యలు తీసుకుని గట్టిగా పని చేసేటట్లు చూడాలని కార్యకర్తలు కోరుతున్నారు.

## భూ సేకరణ నష్టపరిహార పెంపును పరిశీలిస్తాం

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల జనవరి 23 సూర్య న్యూస్** జాతీయ రహదారి 340 సి ప్యాకేజీ కింద పెండింగ్ లో ఉన్న నష్టపరిహార పెంపును పరిశీలిస్తామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు.






గురువారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో పెండింగ్ లో ఉన్న భూ సేకరణ క్లెయిమ్స్ ల నష్టపరిహార పెంపు విషయంపై జాయింట్ కలెక్టర్ సి విష్ణు చరణ్ తో కలిసి సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ 340 సి ప్యాకేజీ కింద జూపాడుబంగ్లా మండలం మండ్లెమ్ గ్రామానికి సంబంధించి 20.26 ఎకరాలలో 49 భూ సేకరణ బాధితులకు సంబంధించిన క్లెయిమ్స్ లకు సంబంధించిన నష్టపరిహార పెంపు అంశంపై పరిశీలిస్తామన్నారు. జాతీయ రహదారులు, భూ సేకరణ అధికారులు, సంబంధిత రైతులు వివరించిన అంశాలను పరిగణలోకి తీసుకొని నిర్ణయం తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. కోల్పోయిన స్ట్రక్చర్లు, దెబ్బతిన్న పంటలు, కమర్షియల్ పంటలు తదితరాలన్నీ సంబంధిత తాసిల్దార్ నుండి నివేదికలు తెప్పించుకుని పరిశీలిస్తామన్నారు. ప్రజా ప్రయోజనాలకు సంబంధించి జాతీయ రహదారుల నిర్మాణానికి అవసరమైన భూములకు రిజిస్ట్రేషన్, మార్కెట్ ధరలను తీసుకొని ధరలను నిర్ధారిస్తామన్నారు. ఈ క్రమంలోనే భాగంగా 49 భూ సేకరణ బాధితులకు సంబంధించిన క్లెయిమ్స్ ల నష్టపరిహార పెంపు కూడ నిశితంగా పరిశీలిస్తామన్నారు. ఈ సమావేశంలో ఎన్హెచ్ తాసిల్దారులు ఆల్ఫ్రెడ్, సువర్ణ, ఎన్ హెచ్ అధికారులు, బాధిత రైతులు పాల్గొన్నారు.

**కష్టాన్ని గుర్తించిన అధిష్టానం: మీడియా అధ్యక్షులుగా**

## రెక్కల చంద్రశేఖర్ రెడ్డి

**పామిడి జనవరి 23 సూర్య న్యూస్** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలో నూతన కమిటీ జరిగాయి అందులో భాగంగానే అనంతపురం జిల్లా



గుంతకల్లు నియోజకవర్గం సోషల్ మీడియా అధ్యక్షుడిగా పామిడి మండలం సొరకా యలపేట గ్రామానికి చెందిన రెక్కల చంద్రశేఖర్ రెడ్డి ఎంపిక చేశారు అనంతరం సోషల్ మీడియా అధ్యక్షులు రెక్కల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లొ ఎక్కడో చిన్న మారుమూల గ్రామంలో ఉన్న నేనునాకు నాపై జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి మాజీ ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి జిల్లా ఆర్గనై జర్ సెక్రెటరీ కత్రిమల చెన్నకేశవరెడ్డి నాకు పదవి రావడానికి ఎంతో కృషి చేశారు వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తానని రెక్కల చంద్రశేఖర్ రెడ్డి తెలియజేశారు.

**నారాయణ కళాశాల వేధింపుల వల్లే**

## విద్యార్థులు ఆత్మహత్యలు

**కళాశాలను సీజ్ చేసి మంత్రి నారాయణను అరెస్ట్ చెయ్యాలి**

**ఫీజుల నియంత్రణ కు ప్రభుత్వం చట్టం తేవాలి**

**వైఎస్సార్సీపీ ఐటీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు వై.రాజశేఖర్ రెడ్డి**

**గుంతకల్లు జనవరి 23 సూర్య న్యూస్ :** వైఎస్సార్సీపీ ఐటీ విభాగం ఆధ్వర్యంలో గుంతకల్లు లో నిర్వహించిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు వై.రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ అనంతపురం సోమలదొడ్డి దగ్గర లో ఉన్న




నారాయణ బాయ్స్ హాస్టల్ క్యాంపస్ లో ఎంపీసీ మొదటి సంవత్సరం చదువుతున్న టీ.చరణ్ ఆత్మహత్య కు నారాయణ యాజమాన్యమే కారణం అన్నారు.మూడవ అంతస్తు నుంచి దూకి మరణించడం బాధాకరం అన్నారు. మరణం పై సమగ్రమైన విచారణ చేయాలని నారాయణ కళాశాల ను సీజ్ చేయాలని మంత్రి నారాయణను మంత్రి పదవి నుంచి తొలగించాలని విద్యార్థులపై నారాయణ కళాశాలలో ఫీజులు వేధింపులు ఆపాలని ప్రభుత్వం ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నారాయణ చైతన్య కళాశాలలో ఇష్టం వచ్చిన రీతిలో ఫీజులు వసూలు చేస్తున్నారు. తెలుగుదేశం నాయకుడు మంత్రి నారాయణ సమాధానం చెప్పాలి ప్రభుత్వం చేస్తున్న హత్యాలుగా ఇవన్నీ పరిగణించాలి.ప్రభుత్వ అండతో నారాయణ చేస్తున్న దోపిడీని అరికట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి ఐటీ విభాగం నాయకులు దేవేంద్ర ,జ్ఞానేశ్వర్ రెడ్డి ,హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

**ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు నార్త్ రాజుపాలెం**

## టిడిపి నాయకులు శుభాకాంక్షలు

**కొడవలూరు జనవరి 23 సూర్య న్యూస్** కొడవలూరు మండలం నార్త్ రాజుపాలెం గ్రామంలో ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ కేక్



కట్ చేశారుఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మాట్లాడుతూ యువ మంత్రినారా లోకేష్ కుజన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ విద్య ఎంతో మెరుగుపరుస్తూ పాదయాత్రలో 3000 పైచిలుకలో పాదయాత్ర చేసి చరిత్ర సృష్టించిన నారా లోకేష్ కు ఎన్నో ప్రజల సమస్యలు తెలుసుకున్న అభివృద్ధి పథంలో నడిపిస్తాడని మన రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు ఎన్నో పెట్టుబడులు తెస్తూ ఇంకాఉన్న స్థాయిలో ఎదగాలని ముందు ముందు ఇంకా ఎన్నో పుట్టిన రోజులు జరుపుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండిపాటి ప్రవీణ్ కుమార్ రెడ్డి, కర్కట మల్లీ, తొవ్వర ప్రవీణ్, బండి కిరణ్, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

**బిసి సబ్సిడీ రుణాలపై సరైన స్పష్టత ఇచ్చి,అర్హులైన నిరుద్యోగ, యువతకు**

# బ్యాంకులు రుణాలు మంజూరు చేయాలి

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి వేదిక కన్వీనర్ గంజికుంట నాగరాజు**

**ప్రొద్దుటూరు జనవరి 23 సూర్య న్యూస్ :** బిసి సబ్సిడీ రుణాలపై సరైన స్పష్టత ఇవ్వడంతో పాటు అర్హులైన నిరుద్యోగ, యువత కు ప్రజలందరికీ తక్షణమే బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేయించాలి,కడప జిల్లా డైరెక్టర్ కి వినతిపత్రం ఇచ్చారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి వేదిక కన్వీనర్ గంజికుంట నాగరాజు తో పాటు టీం సభ్యులు. కడప జిల్లా వెనుకబడిన తరగతుల సేవా సహకార సంఘం లిమిటెడ్ డైరెక్టర్ తో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి వేదిక స్టేట్ కన్వీనర్ గంజికుంట నాగరాజు మాట్లాడుతూ బీసీ కులాలలో చాలావరకు నిరుద్యోగ యువతకు సరైన ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేకపోవడంతో గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో స్వయం ఉపాధి మీద ఆధారపడుతూ జీవనాన్ని సాగిస్తున్నారని అలాగే సాధారణ పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన ప్రజానీకం ఆర్థికపరంగా ఇబ్బంది పడుతున్నారని తక్షణమే కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ఒక నిర్దిష్టమైన నిర్ణయం తీసుకొని సబ్సిడీ రుణాలు ఆయా



బ్యాంకుల ద్వారా మంజూరు చేయించి బీసీ కులాల వారికి అండగా ఉండాలన్నారు. కడప జిల్లా వ్యాప్తంగా అధికారులు ఒక్కోక మండలంలో ఒక్కొక్క విధంగా అప్లై డేట్ ప్రకటిస్తూ ఉండడంతో ఆ సైటు సరిగా పని చేయక ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, మధ్య దళారుల చేతిలో బాధితులు ఇబ్బంది పడకుండా బీసీ కార్పొరేషన్ వ్యవస్థ పకడ్బందీగా చర్యలు చేపట్టి అధికారిక కార్యాలయంలోనే ఉచితంగా అప్లై చేసుకునే అవకాశం కల్పించాలన్నారు. స్పందించిన డైరెక్టర్ ఈ విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకొని పోయి మధ్య దళారీల చేతిలో మోసపోకుండా అర్హత కలిగిన వారందరికీ ఆన్లైన్ ద్వారానే ఎలాంటి అడ్డంకులు లేకుండా అప్లై చేసుకునే ప్రక్రియను కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి వేదిక స్టేట్ కన్వీనర్ గంజికుంట నాగరాజు తో పాటు టీం సభ్యులు రవి, రామకృష్ణా తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## ట్రాఫిక్ అవగాహన...
# నినాదాలతో వాక్ థాన్

**కృష్ణా బ్యూరో జనవరి 23సూర్య న్యూస్ :** జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు పురస్కారించుకుని కొన్ని రోజులు గా మచిలీపట్నం పరిసరాల ప్రాంతంలో కృష్ణ జిల్లా ఎస్పీ .ఆర్ గంగాధర రావు ఆదేశాల మేరకు మచిలీపట్నం ట్రాఫిక్ సిఐ.ఏవి. శివకుమార్ పర్యవేక్షణలో మచిలీపట్నం బాల సాయి డిగ్రీ కళాశాల ఐక్యం ఫౌండేషన్ ఎ. శ్వేతా ఆధ్వర్యంలో మరియు వారి టీం వాలంటీర్ల సహకారం తో రహదారి ప్రయాణం భద్రతా పై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ వివిధ కళాశాలల్లో విద్యార్థులకు చేతన్య కల్పిస్తూ హైల్మట్ లేకుండా ప్రయాణం చేసై జరిగే సంఘటనలు ప్రజలకు వివరిస్తూ అనేక కార్యక్రమాలు చేస్తూ వస్తున్నారు జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు ముగింపు సందర్భంగా ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ పర్యవేక్షణలో మరియు వివిధ కళాశాల విద్యార్థిని విద్యార్థులతో ఏఎంవీఐ ఇన్స్పెక్టర్ లోకనాధం సమన్వయంతో లక్ష్మి టాకీస్ నుండి కోనేరు సెంటర్ వరకు ట్రాఫిక్ అవగాహన పై నినాదాలతో వాకథాన్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమలో ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ, బందర్ ట్రాఫిక్ సిఐ.ఎవి శివ కుమార్,ట్రాఫిక్ ఎస్.ఐ.వెంకటేశ్వరరావు బాలసాయి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జగదీష్ వైస్ ప్రిన్సిపాల్ బలగం, శ్రీనివాస్ ఎ. శ్వేతా తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా నారాలోకేష్ జన్మదిన వేడుకలు

**శిరిడి సాయి మందిరంలో ప్రత్యేక పూజలు**






**పార్వతీపురం జనవరి 23 సూర్య న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు పార్వతీపురం నియోజకవర్గంలో ఘనంగా జరిగాయి .ఎమ్మెల్యే విజయ్ చంద్ర సూచనలు మేరకు నియోజకవర్గ కేంద్రంలో ముందుగా కేక్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం వృద్ధ ఆశ్రమంలోని వారికి పండ్లు పంపిణీ చేశారు. బైపాస్ రోడ్ లోని శిరిడి సాయి మందిరంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రత్యేక పూజలు చేశారు. రాష్ట్ర అభివృద్ధిలో తన వంతు పాత్ర పోషిస్తున్న మంత్రి లోకేష్ మరింత సమర్థవంతంగా పనిచేసేందుకు శక్తిని ప్రసాదించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల టిడిపి నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ కి హృదయపూర్వక
# జన్మదిన శుభాకాంక్షలు

**మైలవరం శాసనసభ్యులు వసంత కృష్ణప్రసాద్**

**గొల్లపూడిలోని టీడీపీ కార్యాలయంలో ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు**

**ఎన్టీఆర్ బ్యూరో జనవరి23 సూర్య న్యూస్** తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి, రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి ఐటి ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ కి, మైలవరం శాసన సభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో (ఎమ్మెల్యే కార్యాలయం)లో జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ , కూటమి నాయకులు పాల్గొని కట్ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు , మంత్రివర్యులు నారా లోకేష్ నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతం అవుతుందన్నారు. పేదల జీవితాలను ప్రకాశింప చేయడం కోసం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నారా లోకేష్ నిరంతరం శ్రమిస్తూనే ఉన్నారని పేర్కొన్నారు. ఏపీలో ఐటీరంగం మరింత అభివృద్ధి చెందడంతో పాటు పరిశ్రమల ఏర్పాటుపై దృష్టి పెట్టారన్నారు. నారా లోకేష్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు , టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## వైసిపి అనుబంధ విభాగాలలో పదవులు దక్కించుకున్న
# మండల వాసులు

**హొళగుంద జనవరి 23 సూర్య న్యూస్:** వైసీపీ పార్టీ అనుబంధ విభాగాల్లో మండలవాసులకు పదవులు దక్కాయి.వైసిపి సోషల్ మీడియా విభాగంలో సోషల్ మీడియా ప్రతినిధిగా మండల పరిధిలోని లింగంపల్లి గ్రామానికి చెందిన కురువ మౌనేశ్ కు చోటు కల్పించారు.అలాగే లీగల్ సెల్ అడ్వైజర్ గా మండల పరిధిలోని సమ్మతగిరి గ్రామానికి చెందిన మాజి సర్పంచ్, మరియు అడ్వకేట్ లక్ష్మీకాంత్ కు స్థానం కల్పించారు. వైసిపి అనుబంధ విభాగాల్లో మండల వాసులకు పదవులు కల్పించడంతో మండలంలోని వైసీపీ నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి, మరియు పార్టీ పెద్దలకు,పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు.అలాగే ఆలూరు లోని బార్ కౌన్సిల్ నందు అడ్వకేట్ శేక్షావలి, ప్రవీణ్ తదితరులు వైకాపా లీగల్ సెల్ అడ్వైజర్ గా ఎంపికైన లక్ష్మీకాంతును పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించారు.





## చిన్న గొట్టిగల్లు లో ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు
# అంబరాన్ని తాకిన సంబరాలు

**చిన్నగొట్టిగల్లు మండల పార్టీ అధ్యక్షుడు బెల్లంకొండ మురళి**

**నేనున్నానంటూ తన జీవితాన్ని ప్రజాసేవకే అంకితం చేసిన యువతేజం మంత్రి నారా లోకేష్ .... మండల క్లస్టర్ ఇన్చార్జి కొట్టే శివ కుమార్**

**చిన్న గొట్టిగల్లు 23 సూర్య న్యూస్** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వేడుకలు ఘనంగా నిర్వహించి అంబరాన్ని తాకిన సంబరాలు ఘనంగా మండల పార్టీ అధ్యక్షుడు బెల్లంకొండ మురళి మండల క్లస్టర్ ఇన్చార్జి కొట్టే శివకుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు బెల్లంకొండ మురళి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కష్ట కాలంలో నారా లోకేష్ చేపట్టిన యువ గళం పాదయాత్ర తెలుగుదేశం పార్టీకి ఎంతో దోహద పడిందని గత వైసిపి ప్రభుత్వం నారా లోకేష్ చేపట్టిన యువ గళంపాదయాత్రకు ఎన్ని అడ్డంకులు సృష్టించిన వైసిపి అగ్ర నాయకుల పన్నాగాలను అన్నిటిని తిప్పి కొట్టి తన లక్ష్యాన్ని నెరవేర్చుకుని తిరిగి తెలుగుదేశం పార్టీకి ఆంధ్రప్రదేశ్ లో పూర్వ వైభవం తెచ్చిన ఘనత నారా లోకేష్ కి దక్కిందన్నారు. అంతేకాకుండా తెలుగుదేశం పార్టీ గెలుపుతో నారా లోకేష్ కృషి ఎనలేదని ఆయన తెలిపారు. మండల క్లస్టర్ ఇన్చార్జి కొట్టే శివకుమార్ మాట్లాడుతూ యుద్ధంలో నోరు మందిని చంపితే వీర సైనికుడు అంటారు. అదే ఒక మనిషి ప్రాణాలు కాపాడితే దేవుడు అంటారు. వైసిపి ప్రభుత్వం పరిపాలనలో లోకేష్ పాదయాత్ర చేసినప్పుడు తన తండ్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టు చేసి తీవ్రమైన సంక్షోభంలోకి నెట్టారు. అంతేకాకుండా తన తండ్రి నారా చంద్రబాబు నాయుడును అరెస్టు చేసి లోకేష్ లో ఉన్న పట్టుదల తెలివితేటలు తెగించి



తన కార్యకర్తల మనోధైర్యాన్ని కోల్పో తీయకుండా కాపాడుకుంటూ తన తండ్రి కేసుల నుంచి బయటకు తెచ్చేందుకు తన చేసిన కృషి అమోఘం తన తండ్రి నారా చంద్ర బాబు నాయుడు అరెస్టు చేసి తన పాదయాత్ర ఆపాలని చూపిన వైసీపీ ప్రభుత్వం ఆటంకం కల్పించిన తన పాదయాత్రను దిగ్విజయంగా నిర్వహించి భారీ బహిరంగ సభతో దిగ్విజయంగా ముగించుకున్న మహా యోధుడిగా నిలిచారన్నారు. మహిళా అధ్యక్షురాలు చిట్టెమ్మ మాట్లాడుతూ వైసీపీ పేటీఎం నాయకులు పప్పు పప్పు అని ఎగతాళి చేసిన వైసిపి నాయకు తుప్పు వదలగొట్టి నిప్పు దహించి వేసిన మా నిప్పురవ్వ బాలయ్య అల్లుడు ఎన్నికలో తాను ఓడిన మంగళగిరి నుంచి మరల అత్యధిక మెజార్టీతో తన సత్తా చాటుకున్న నారా లోకేష్ అని మహిళా అధ్యక్షురాలు చిట్టెమ్మ కొనియాడారు. ఈ కార్యక్రమంలో మదన్మోహన్ జనార్దన్ శెట్టి మునిస్వామి నాయుడు మోహన్ రెడ్డి జేడి బాలాజీ దాము మౌలాలి రామకృష్ణ నాయుడు అనంత చంద్రశేఖర్ నీటి తీరువ సంఘం అధ్యక్షుడు కొండారెడ్డి ఉల్లగడ్డ శ్రీనివాసులు చిట్టి బాబు నాయుడు హైదరవల్లి కమలపల్లి నాగిరెడ్డి కిషోర్ వెంకీ పాల వెంకటరమణ కాకి రమణ నారాయణ టిడిపి ,జనసేన, బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి లోకేష్ పుట్టినరోజు వేడుకలు

**ఆలూరు జనవరి 23 సూర్య న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా శాఖ మంత్రి, తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ 42 వ జన్మదిన వేడుకలను తెలుగు దేశం పార్టీ ఆలూరు ఇంచార్జి వీరభద్ర గౌడ్ తనయుడు గిరి మల్లేష్ గౌడ్ ఆలూరు పట్టణం పార్టీ కార్యాలయం లో నాయకుల కార్యకర్తలు మధ్య కేక్ కట్ చేసి లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంత్రి నారా లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు . అలాగే ప్రభుత్వ కళశాల నందు 500 మంది విద్యార్థులకు ప్లేట్లను పంపిణీ చేసి వారి అభిమానాన్ని చాటుకున్నారు .ఈ సందర్భంగా గిరి మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ పాదయాత్రతో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి తండ్రికి తగ్గతనయుడు అని నిరూపించారని అన్నారు . అలాగే కార్యకర్తల సంక్షేమ నిధిని ఏర్పాటు చేసిన మొదటి నాయకుడు నారా లోకేష్ అని కొనియాడారు. యువగళం పాదయాత్రతో రాష్ట్ర ప్రజల అభిమానాన్ని పొందడం ద్వారా పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారని. పార్టీలో కష్టపడి పనిచేసిన ప్రతిఒక్కరికీ తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అర్ధగేరి రఘు ప్రసాద్ రెడ్డి,పాల్ రెడ్డి, మీసేవ రాము, హాలహర్వి సర్పంచ్ మల్లికార్జున, రమేష్, కొమ్ము రాజు, రాందాస్ బెట్టింగ్ రాజు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్ ఐ సోమశేఖర్ రెడ్డి
# సేవలు మరువలేనివి

**గోరంట్ల జనవరి 23 సూర్య న్యూస్** గోరంట్ల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సోమశేఖర్ రెడ్డి సేవలు మరువలేని వని తహశీల్దార్ మారుతి ఆర్ ఐ బదిలీ సన్మాన కార్యక్రమంలో



పాల్గొన్నారు.మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా గత కొంతకాలంగా పనిచేసిన ఆర్ఐ సోమశేఖర్ రెడ్డి సాధారణ బదిలీపై మడకశిర కు వెళ్లినందున గురువారం మండల తహసిల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ మరియు కార్యాలయ సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఎస్టియు తరపున యస్.యస్.సి
# స్టడీ మెటీరియల్ ఆవిష్కరణ

**పది పరీక్షలలో 100 శాతం ఫలితాలు సాదిద్దాం**

**ఆలూరు (రూరల్) జనవరి 23 సూర్య న్యూస్ :** పది పరీక్షలలో 100% ఉత్తీర్ణత దిశగా విద్యార్థులు చక్కటి విద్యను అందుకోవాలని ఆకాంక్షిస్తూ ఆలూరు మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో పదవ తరగతి విద్యార్థులు సులభంగా ఉత్తీర్ణులు కావడానికి ఎస్ టి యు ఏపీ అకాడమిక్ కమిటీ తయారు చేసిన ఎస్ఎస్సి స్టడీ మెటీరియల్ ను మండల విద్యాశాఖ అధికారులు కోమలా దేవి, చిరంజీవి రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు ఎస్టీయూ ఏపీ అకాడమిక్ కమిటీ వారు తయారుచేసిన స్టడీ మెటీరియల్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, ఇందులో అన్ని సబ్జెక్టులకు సంబంధించి అకాడమిక్ స్టాండర్డ్ల ప్రకారం తక్కువ సమయంలో ఎక్కువ మార్కులు మరియు కనీస మార్కులు పొందేలా ముఖ్యమైన ప్రశ్నలు సమాధానాలతో రూపొందించడం జరిగిందని, ఏ బి సి డి గ్రేడ్ విద్యార్థులకు అందరికీ ఎంతో ఉపయోగకరంగా కలదని పేర్కొన్నారు. వచ్చే ఎస్ఎస్సి ఫలితాల్లో 100% ఫలితాలు సాధించడానికి అందరూ కృషి చేద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు మండల అధ్యక్షుడు అశ్విని కుమార్, ప్రధాన కార్యదర్శి రమేష్, మండల ఆర్థిక కార్యదర్శి సూర్యనారాయణ సీనియర్ నాయకులు , గిరయ్య, సురేష్, సోమన్న, నేమ్కల్ నాగరాజు, రామకృష్ణ, విజయ రాధ, సాయి కుమార్, విశ్రాంత ఉపాధ్యాయులు గోవిందప్ప , రంగస్వామి, రాష్ట్ర నాయకులు బంటనహాళు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.





**ఘనంగా నేతాజీ జన్మదిన వేడుకలు...** ఆలూరు మండలంలోని తుంబరవీడు ప్రాథమిక పాఠశాలలో స్వాతంత్ర సమరయోధుడు ఆజాద్ హింద్ దళం అధ్యక్షులుగా ఉన్న సుభాష్ చంద్రబోస్ 129వ జయంతి వేడుకలను ఉపాధ్యాయులు విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు రమణారెడ్డి సూర్యనారాయణ బంటనహాలు నాగరాజు తదితరులు మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ సేవలు ఎనలేనివని అలాంటి వారి జీవిత చరిత్రను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని విద్యార్థులకు సూచించారు.


# హేళన చెక్కిన శిల్పం నారా లోకేష్

**తనని తాను శిల్పంలా చెక్కుకోని ఎందరికో ఆదర్శంగా నిలిచాడు**

**కష్టాల్లో ఉన్న పార్టీని నాయకులు కార్యకర్తలకు యువగళం పాదయాత్రతో వెన్నంటే ఉన్న నాయకులు లోకేష్**

**రాష్ట్రాని పెట్టుబడులు తేవడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ దావోస్ పర్యటన కొనసాగుతోంది : ఏపీ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**

**ఎన్టీఆర్ బ్యూరో జనవరి23సూర్య న్యూస్** రాష్ట్ర వ్యాప్తంగా లోకేష్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు టీడీపీ నేతలు ఆయా నియోజకవర్గాల్లో కేక్ కటింగ్ చేసి, రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో లోకేష్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గం కంచకచర్ల మండల కేంద్రంలో పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో ఏపీ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య 42 కేజీల భారీ కేక్ ను కట్ చేసి లోకేష్ కు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడపడమే ఆశయంగా లోకేష్ కష్టపడుతున్నా రన్నారు. కార్యకర్తలను కుటుంబ సభ్యులుగా భావించి. సంక్షేమ నిధి ఏర్పాటు చేసిన గొప్ప నాయకుడు లోకేష్" అంటూ కొనియాడారు. ముఖ్యంగా యువగళం అనే పాదయాత్ర ద్వారా కొన్ని వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసి ప్రజల్లో టిడిపిపై పట్టు ఏర్పడేలా చేశాడున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో జరిగిన అన్యాయాలను ప్రశ్నిస్తూ, వారు అధికారంలోకి వస్తే ఏం



చేస్తామో ప్రజలకు తెలియజేశారన్నారు. గ్రామ గ్రామంలో తిరుగుతూ ప్రజా సమస్యలు తెలుసుకున్న నాయకుడు లోకేష్ అని పేర్కొన్నారు. విద్యా వ్యవస్థలో లోకేష్ తెచ్చిన మార్పులు విద్యార్థుల భవితవ్యానికి దిక్సూచిలా మారాయన్నారు. ప్రస్తుతం మంత్రి నారా లోకేష్ దావోస్ పర్యటనతో రాష్ట్రానికి



పెట్టుబడుల తేవడమే లక్ష్యంగా కొనసాగుతోందన్నారు. వివిధ కంపెనీల అధినేతలతో లోకేష్ భేటీ అవుతూ.. ఏపీలో పెట్టుబడులు పెట్టాల్సిందిగాకోరుతున్నారన్నారు.

సూర్య
శుక్రవారం 24 జనవరి, 2025

## డిష్ మంజుకు సిద్దగంగా మఠం శివకుమార స్వామిజీ
# అన్నదాసోహ సత్రం సేవారత్న ప్రశస్తి బహూకరణ

**హొళగుంద జనవరి 23 సూర్య న్యూస్:** పద్మభూషణ్, కర్ణాటక రత్న శ్రీ మాన్ నిరంజన ప్రణవ స్వరూప త్రివిధ దాసోహ నడిచి వచ్చే భగవాన్ స్వరూపుడైన ప్రేమ పూజ్యులు




డా.శ్రీశ్రీశ్రీ శివకుమార్ స్వామి యొక్క 6వ వార్షికోత్సవ పుణ్య స్మరణార్థం చేసే అన్న దాసోహం కార్యక్రమంలో భాగంగా దాసోహ సంఘం వారు హొళగుంద మండల కేంద్రానికి చెందిన మంజునాథ స్వామి (డిష్ మంజు)కు సిద్దగంగా సేవారత్న ప్రశస్తిని అందించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సంధర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ సమాజంలో దైవభక్తి ఎంతో అవసరమని, దీనివల్ల సభ్యసమాజానికి దైవం పట్ల భక్తిభావన మరియు శాంతి చేకూరుతుందని,దీంతోనే సమాజం శాంతి యుతంగా ఉండేందుకు ఎంతో దోహదపడుతుందని అన్నారు.ఇలాంటి ప్రశస్తి రావడం ఎంతో హర్షించదగ్గ విషయమని,మరిన్ని దైవ కార్యములు చేయుటకు ఆస్కారం ఉంటుందని ఆయన అన్నారు.

## ఐటీ,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్
# పుట్టినరోజు వేడుకలు






**కొడవలూరు జనవరి 23 సూర్య న్యూస్** మండల పరిధిలో ని ఎల్లయ్యపాలెం గ్రామంలో ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మాట్లాడుతూ యువ మంత్రినారా లోకేష్ కుజన్మదిన శు భాకాంక్షలు తెలుపుతూ విద్య ఎంతో మెరుగుపరుస్తూ మధ్యాహ్నం భోజనాలు ఇంకా మెరుగుపరుస్తూ ఎన్నో పెట్టుబడులు తెస్తూ ఇంకాఉన్న స్థాయిలో ఎదగాలని ముందు ముందు ఇంకా ఎన్నో పుట్టిన రోజులు జరుపుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలోకేతువెంకటరమణారెడ్డి, నీటి సంఘాల అధ్యక్షుడు గరికపాటి రాజేంద్రప్రసాద్ ఎంపీటీసీ,బడుగు శ్రీనివాసులు మాజీసర్పంచ్ భూలోక విజయ్ కుమార్ వన్నార్పుల వెంకటేశ్వర్లు, విజయ్ కుమార్ రెడ్డి,టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

**సి.బెళగల్ జనవరి 23 సూర్య న్యూస్ :** మండలం లోని స్థానిక మాజీ జెడ్పిటిసి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో స్థానిక టిడిపి నాయకుల సమక్షంలో నారా లోకేష్ జన్మదిన





వేడుకలను పురస్కరించుకొని కేక్ కట్ చేసి సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీకి కాబోయే మార్గదర్శిని రాష్ట్రంలో పేద ప్రజల అభివృద్ధి కోసం అహర్నిశలు పాటుపడుతున్నటువంటి మీపై చేసిన హేళన దాటి..నాన్నని పెట్టిన బాధని దాటి ..కన్నతల్లి కన్నీళ్లను దాటి.. కట్టుకున్న భార్య బంధాన్ని దాటి ..కన్నకొడుకు పసి మనసుని దాటి ..అవినీతి పాలన పైన మీరు చేసిన యుద్ధం ..చరిత్ర లో సువర్ణాధ్యాయం అన్నారు.నారా లోకేష్ జన్మదిన పురస్కరించుకొని ఘనంగా నిర్వహించాలని రాష్ట్రంలో యువ గళాన్ని నడిపి ఘనమైనటువంటి యువనాయకునిగా తెలుగుదేశం పార్టీ వర్గాల్లో వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయినటువంటి వ్యక్తి నారా లోకేష్ అని కొనియాడారు.ఆయన 100 సంవత్సరాలు ఆయురారోగ్యాలతో బలంగా పార్టీ కార్యకర్తల అభ్యున్నతి కోసం పేద ప్రజల కోసం నిలవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సి బెళగల్ మాజీ జడ్పీటీసి చంద్రశేఖర్, స్కూల్ కమిటీ చైర్మెన్ గోవిందు, బాలాజీ వెంకటేష్,నాగరాజు, హనుమంతు దస్తగిరి ఉపేందర్ మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లు అప్రమత్తంగా
# వ్యవహరించాలి

**ఎం.వీ.ఐ నీలం వెంకట రాజాబాబు**

**గుంతకల్లు జనవరి 23 సూర్య న్యూస్ :** ఆటో డ్రైవర్లు ప్రయాణ సమయంలో అప్రమత్తంగా వ్యవహరించి ప్రమాదాల నివారణకు సహకరించాలని గుంతకల్లు మోటార్



వెహికల్ ఇన్స్పెక్టర్ నీలం వెంకట రాజబాబు తెలియజేశారు. గురువారం జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలు సందర్భంగా ఆయన గుంతకల్లు పట్టణంలో ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణాలలో మరియు గ్రామీణ ప్రాంతాలలో ప్రయాణ సమయంలో ఆటో డ్రైవర్లు కెపాసిటీకి మించి ప్యాసింజర్లను ఎక్కించుకొని వెళ్లరాదు. ప్రయాణ సమయంలో మద్యం సేవించడం డ్రైవింగ్ చేస్తే డ్రంక్ అండ్ డ్రైవ్ కింద కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేయడం కానీ చేయరాదు. ఆటోలకు ఎఫ్.సీ. చేయించుకోవాలి. ఇన్సూరెన్స్ కచ్చితంగా ఉండాలి. ఇన్సూరెన్స్ లేకుంటే ఎక్కడైనా పొరపాటున ప్రమాదం జరిగితే ప్రమాద బీమా వర్తించదు. వాహనాలకు ఇన్సూరెన్స్ ఉంటే ప్రమాదం జరిగిన సమయంలో వాహనాలు డ్యామేజ్ అయిన వాహనాలకు, ప్రమాదంలో గాయాలైన వారికి చికిత్సలు చేయించుకోవడానికి ప్రమాద బీమా వచ్చే అవకాశం ఉంటుందని అవగాహన కల్పించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా, అతివేగంగా వాహనం నడిపిన మద్యం సేవించిన వారిపై నేరముగా పరిగణించి వారికి ఫైన్లు జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. పట్టణాలలో ఆటోలు ప్రయాణం చేసే సమయంలో ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆటో డ్రైవర్లకు ప్రత్యేకంగా అవగాహన కల్పించారు.

# లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలి

### అర్హతలు లేని వారు గ్రామ సభల్లో అధికారుల పక్కన ఎలా కూర్చుంటారు.?

### ప్రజాపాలన గ్రామసభ లా.? కాంగ్రెస్ పార్టీ సభ లా.?...గ్రామసభల్లో ప్రజలు అడిగిన వాటికి సమాధానాలు చెప్పాలి

**మణుగూరు జనవరి 23 సూర్య న్యూస్:** ప్రజా పాలన గ్రామ సభల్లో నాలుగు పథకాలకు లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలని బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ కుర్రి నాగేశ్వరరావు అధికారులకు సూచించారు. గురువారం స్థానిక బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సజావుగా సాగే ప్రజా పాలన గ్రామ సభల్లో బిఆర్ఎస్ పార్టీ నేతలు పాల్గొని గందరగోళం సృష్టిస్తున్నారని విమర్శించడం విడ్డూరంగా ఉందని దీనిని బిఆర్ఎస్ పార్టీ తరుపున తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న నాలుగు సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలని, లేకుంటే వచ్చే ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హితవు పలికారు. ఎటువంటి అర్హతలు లేని కాంగ్రెస్ పార్టీ చోటమోటా నాయకులు ప్రజా పాలన గ్రామసభల్లో అధికారుల పక్కన ఎలా కూర్చుంటారని, అధికారిక సభ లా.? కాంగ్రెస్ పార్టీ సభ లా.? అని ప్రశ్నించారు. కేసీఆర్ కంటే ఎక్కువ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందిస్తామని ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డికి కనీసం మీరు ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలనైనా సక్రమంగా అమలు చేయాలని సూచించారు. ప్రతి వార్డులో గంట పాటు జరిగే గ్రామ సభలో అధికారులు




వచ్చి కుర్చీలు సదురుకొని కూర్చునే లోపే సమయం గడిచి పోతుందన్నారు. ఇంకా ప్రజలు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పలేక పోతున్నారని, అధికారుల కంటే ముందే కాంగ్రెస్ చోటమోటా నాయకులు ప్రజలకు జవాబు ఇస్తున్నారని మండిపడ్డారు. గ్రామ సభల్లో ప్రజలకు జవాబు దారితనంగా ఉండాల్సిన అధికారులు మౌనంగా ఉండడంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. ప్రజలు అడిగే ప్రశ్నలకు కాంగ్రెస్ నేతలు సమాధానాలు చెప్పుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. అధికారులు ప్రజలకు సమాధానం చెప్పలేక ఏమైనా ఉంటే పక్క వార్డులో జరిగే సభలో వచ్చి మాట్లాడండి అని దాట వేత్త ధోరణి అవలంభిస్తున్నారని




ఆరోపించారు. 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేసి ప్రజలకు న్యాయం చేసే వరకు బిఆర్ఎస్ పార్టీ పోరాటం ఆగదని హెచ్చరించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన మణుగూరు ప్రెస్ క్లబ్ కమిటీకి పుష్ప గుచ్చాలు అందించి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల కో కన్వీనర్ నూకరపు రమేష్, నాయకులు వట్టం రాంబాబు, కుంటా లక్ష్మణ్, ఎడ్ల శ్రీనివాస్, బొలిశెట్టి నవీన్, సృజన్ తదితరులు పాల్గొన్నారు.

## సుభాష్ చంద్రబోస్ ఆశయాలను యువత
# ముందుకు తీసుక వెళ్లాలి

**: రాయలసీమ శకుంతల**

**కర్నూలు జనవరి 23సూర్య న్యూస్** యువత ప్రతి ఒక్కరూ సేవా త్యాగం సమర్పయామి అనే సిద్ధాంతాన్నిఆలవరుచుకొని నేటి సమాజంలో వారి సేవలు అందించి దేశం



గర్వించేలా పాటుపడాలని రాయలసీమ మహిళ సంఘ వ్యవస్థాపక అధ్యక్షురాలు, ??బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ?? EX ఎస్సీ ఎస్టీ మౌంటరింగ్ కమిటీ మెంబర్ ?? రాయలసీమ శకుం తల యువతకు పిలుపునిచ్చారు ఈ మేరకు శనివారం కర్నూలు అర్బన్ పరిధిలోని అశోక్ నగర్ లో గలపట్టణ నిరాశ్రయుల వసతి గృహం లో నేతాజి సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకన జరిపారు. ఈ సందర్భంగా నేతాజి చిత్రపటానికి పూలమాలలు వేసిశారు . అనంతరం రాయలసీమ శకుంతల మాట్లాడుతూ సిద్ధాంతం కోసం ఒకరు తమ ప్రాణాలను కోల్పోవచ్చు. అయితే, ఆ సిద్ధాంతం, వారి మరణం తర్వాత వేలాది మందిలో స్ఫూర్తిని నింపుతుంది అన్నారు. నిరుపమానమైన నేతాజీ శౌర్యం, సంకల్పం, త్యాగనిరతి ఆదర్శనీయం. బ్రిటీష్ కబంధ హస్తాల నుంచి మాతృభూమిని విముక్తం చేసే దిశగా భారత స్వరాజ్య సంగ్రామంలో నేతాజీ పోషించిన పాత్రకు యావత్ భారత జాతి వారికి రుణపడిఉంటుంది అన్నారు.ఈ కార్యక్రమంలో వసతి గృహ మేనేజర్ గోరంట్ల యామిని, కేర్ టే కర్ లతశ్రీ, వసతి గృహం లోని మహిళలు ఉన్నారు.

## ఘనంగా విద్య & ఐటీ శాఖ మంత్రి
# నారా లోకేష్‌కు జన్మదిన వేడుకలు

**నంద్యాల జనవరి 23 సూర్య న్యూస్ :** నేడు ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు జన్మదిన సందర్భంగా నంద్యాల పట్టణంలో ని 26 వార్డు టిడిపి కార్యాలయంలో వార్డ్




ఇంచార్జ్ మల్లెల భాస్కర్ ఆధ్వర్యంలో,ఘనంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తల నడుమ కేక్ కట్ చేసి నారా లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా 26 వార్డు ఇంచార్జ్ మల్లెల భాస్కర్ మాట్లాడుతూ యువగలం పేరుతో రాష్ట్రమంతా తిరిగి పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిన నారా లోకేష్ రానున్న రోజుల్లో ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో చేసుకోవాలని, తెలుగుదేశం పార్టీని ముందు నడపాల్సిన నాయకుడు నారా లోకేష్ అన్నారు. ఐటీ పరంగా విద్యా పరంగా రెండు శాఖలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని, పెరుగైన సేవలు అందిస్తున్న నాయకుడు లోకేష్ అన్నారు. విద్యా వ్యవస్థలో పెను మార్పులు తీసుకొచ్చి ప్రతిష్టమైన విద్యారంగాన్ని ప్రతి ఒక్క విద్యార్థి చదువుకునేలా చర్యలు తీసుకుంటున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. లోకేష్ పుట్టినరోజు సందర్భంగా పెద్ద కేకను కటింగ్ చేశారు,ఈ కార్యక్రమంలో 26 వార్డ్ ఇంచార్జ్ మల్లెల భాస్కర్ వార్డు టిడిపి నాయకులు సురేష్ ,వెంకటేశ్వర్లు, విజయ్, సవారీ, కోలా భాష, నాలాగంట్ల మధు ,బోయ మధు, ప్రకాష్, షైక్ అల్తాఫ్ భాష, ఎం వెంకట్, యస్ హుస్సేన్ వలి,టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాప్రభుత్వం...ప్రజాపాలన కార్యక్రమం

### అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు,రేషన్ కార్డులు,రైతు భరోసా పథకాలు

**శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి**

**మిర్యాలగూడ టౌన్ జనవరి 23 సూర్య న్యూస్** మిర్యాలగూడ పరిధిలోని గూడూరు గ్రామంలో, ఆడవిదేవులపల్లి మండల కేంద్రంలో ప్రజా ప్రభుత్వం ప్రజా పాలన






కార్యక్రమంలో భాగంగా నిర్వ హించిన కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలపై అర్హుల జాబితా పై ప్రజా అభిప్రాయ సేకరణ కార్యక్రమంలో భాగం గా నిర్వహిస్తున్న గ్రామ సభలలో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి.వారు మాట్లాడుతూ నిజమైన అర్హులను ప్రజా సమక్షంలో ప్రజల చేత ఆమోదం చేయించి ప్రతీ పేద వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అన్నారు.ప్రజలు ఎవ్వరూ ఆందోళన చెందకూడదు.ఇది నిరంతర ప్రక్రియ జాబితాలో రాణి వారు తమ దరఖాస్తులను అధికారులకు అందజేయగలరు.గత పాలకులు చేసిన సంక్షేమ పథకాల దుర్వినియోగం కాకుండా,గతంలో జరిగిన పొరపాట్లను మరలా జరగకుండా చేసేందుకు ఈ ప్రజా అభిప్రాయ సేకరణ చేయడం జరుగుతుంది అని అన్నారు.ఒక ప్రణాళిక బద్ధంగా అందరికీ న్యాయం జరుగుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు కాంగ్రెస్ నాయకులు,బి ఎల్ ఆర్ బ్రదర్స్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నేతాజీ సుభాష్ చంద్ర బోస్
# 129వ జయంతి వేడుకలు

**మిర్యాలగూడ టౌన్ జనవరి 23 సూర్య న్యూస్ :** పట్టణం నందు హౌసింగ్ బోర్డులో గల నేతాజీ మెమోరియల్ హై స్కూల్ నందు నేతాజీ సుభాష్ చంద్ర బోస్ 129వ జయంతి





వేడుకలు ఘనంగా నిర్వహించారు.నేతాజీ స్కూల్ నుండి గాంధీ నగర్లో గల నేతాజీ విగ్రహంవద్దకు విద్యార్థిని,విద్యార్థులు, ఉపాధ్యాయులు ఊరేగింపుగా నేతాజీ అమర్హై అంటూ నినాదాలు చేసుకుంటూ వెళ్ళారు.నేతాజీ మెమోరియల్ స్కూల్ వ్యవస్థాపకులు,శ్రీపతిశ్రీనివాస్ నేతాజీ విగ్రహనికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని నేతాజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు నేతాజీ జీవిత చరిత్ర పై వ్యాసరచన,ఉపన్యాస, పోటీలు నిర్వహించడంజరుగుతుంది.గెలుపొందిన వారికి ఎంఈఓ బాలునాయక్ చేత బహుమతి ప్రధానం రిపబ్లిక్ డే రోజున జరుగుతుందని కరస్పాండెంట్ శ్రీపతి శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమానికి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, గాంధీ నగర్ కౌన్సిలర్ కొమ్మ శ్రీనివాస్ నేతాజీ స్కూల్ హెచ్ ఎం భీమ్లా నాయక్, టీచర్లు నూరిబేగం, అలివేలు, సునీత, కళ్యాణీ, జాబీన్, సునీత, వసంత, శోభ, సత్యం,సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 27 న ఆంధ్రభోజుడు మహా చక్రవర్తి శ్రీ కృష్ణదేవరాయల జయంతి

### ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించండి ...జిల్లా బలిజ సంఘం అధ్యక్షులు కోనేటి చంద్రబాబు పిలుపు

**కర్నూలు జనవరి 23 సూర్య న్యూస్** జనవరి 27న త్రిసముద్రాదీశ్వర ఆంధ్రభోజ మహా చక్రవర్తి శ్రీ కృష్ణదేవరాయల జయంతి వేడుకలు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని జిల్లా బలిజ సంఘం అధ్యక్షులు కోనేటిచంద్రబాబుపిలుపుపిలుపునిచ్చారు.స్థానిక కర్నూలు నగరంలోని జిల్లా బలిజ సంఘం కార్యాలయంలో వారు మీడియాతో మాట్లాడుతూ శ్రీకృష్ణ దేవరాయల జయంతి విషయంలో సందిగ్ధం వీడిందని, ఇప్పటి వరకు ఫిబ్రవరి 16 అని కొంత మంది, కాదు జనవరి 17న జయంతి జరపాలని మరికొంతమంది వాదిస్తూ వస్తున్నారని శ్రీ కృష్ణదేవరాయల కుమార్తె మోహనాంగి రాసిన మరీచి పరిణయం అనే కావ్యంలో రాయల వారి జన్మదినం గురించి ప్రస్తావించిందని తెలిపారు. వికృతి నామ సంవత్సరం, పుష్య మాసం, కృష్ణపక్షం, ద్వాదశి, శుక్రవారం రాయలవారు జన్మించారని మోహనాంగి పేర్కొన్నారని, మరీచి పరిణయంలోని ఈ పేజీలను సోదరుడు శ్రీ పోలిశెట్టి సత్తి రాయుడు సేకరించారని తెలిపారు.అఖిల భారత కాపు బలిజ చరిత్ర సంకలన సమితి



కన్వీనర్ దూపం అభిమన్యుడు, కర్నూలు జిల్లా ప్రముఖ జ్యోతిష్యులు అమరం నరేష్ నిర్ధారణ మేరకు శ్రీ కృష్ణ దేవరాయల జయంతి జరుపుకునే వారందరూ జనవరి 27వ తేదీన మాత్రమే జరుపుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బలిజ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

సూర్య



## ఘనంగా నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు

**తాళ్ళపూడి జనవరి 23 సూర్య న్యూస్ :** తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ,ఆంధ్ర రాష్ట్ర ఐటి మినిస్టర్ నారాలోకేష్ అన్న పుట్టిన రోజు సందర్భంగా కొవ్వూరు



నియోజకవర్గంలోని తాళ్ళపూడి మండలంలో ఉన్న అన్నదేవరపేట లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పాల్గొని నా వంతు బాధ్యతగా మరియు యువనేత పై ఉన్న నా అభిమానాన్ని చాటుకోవటం జరిగింది ఈ సందర్భంగా సమాజ శ్రేయస్సు కోసం, మరియు సమాజ సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన ఏ కార్యక్రమంలోనైన నన్ను కూడా భాగస్వామ్యం చేసినందుకు ప్రతి ఒక్కరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలుపుతూ అనుకోని ప్రమాదాలు జరిగినప్పుడు , అత్యవసర సమయ పరిస్థితుల్లో రక్తం ఎంత విలువైనదో అందరికీ తెలుసు అందుకే ఏ సమయం లోనైన నేను ఇచ్చిన రక్తం ఎక్కడో చోట ఎవరికొకరికి ఉపయోపడుతుంది అనే చిన్న ఆలోచన ఈ కార్యక్రమాన్ని దగ్గర ఉండి పర్యవేక్షించిన కొవ్వూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ,మరియు పేద బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి ముప్పిడి వెంకటేశ్వరావు కి, కొవ్వూరు సీనియర్ నాయకులు మద్దిపట్ల శివరామకృష్ణకి కంఠమణి రామకృష్ణకి, జొన్నలగడ్డ చౌదరి కి, సూరపనేని చిన్ని గాకి, మరియు సూర్యదేవర రంజిత్ కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపిన టిడిపి యువగళం నాయకులు కాకర్ల సత్యంద్ర ప్రసాద్ తెలిపారు ఈ కార్యక్రమమ్ లో టిడిపి మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు .

## ఎనగండ్లలో పశు ఆరోగ్య శిబిరం

**సి.బెళగల్ జనవరి 23 సూర్య న్యూస్** మండలంలోని యనగండ్ల గ్రామంలో పశు సంవర్ధక శాఖ పశు ఆరోగ్య శిబిరాలను నిర్వహించారు ఈ శిబిరం ఇనగండ్ల గ్రామం




ఎంపిటిసి తిమ్ములమ్మ , సర్పంచ్ ఇమ్మానియేలు పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు గూడూర్ డాక్టర్ డి.పి శివకుమార్,పోలకల్ పశు వైద్యులు డాక్టర్ రోనాల్డ్ రీఛర్డ్ ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో పశువులకు దూడలకు సన్న జీవాలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు, అలాగే గేదెలలో చూడే పరీక్షలు,గర్భకోశ వ్యాధులకు వైద్యం మరియు ఎద సూదులు వేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో సచివాలయ పశు సంవర్తక సహాయకులు జె.చంద్రిక, గోపాలమిత్ర గోకారి గొర్రెల సొసైటీ ప్రెసిడెంట్ గురుస్వామి పశువుల యజమానులు పాల్గొన్నారు.ఎ

## విశ్వసనీయ సమాచారాన్ని అందించడంలో
## ప్రతి ఒక్క జర్నలిస్టు కృషి చేయాలి

**టిడిపి నాయకులు పోటు రంగారావు**

**మణుగూరు జనవరి 23 సూర్య న్యూస్:** ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా నిబద్ధత గల విశ్వసనీయ సమాచారాన్ని అందించడంలో ప్రతి ఒక్క జర్నలిస్టు కృషి చేయాలని



టిఎన్టియుసి రాష్ట్ర నాయకులు పోటు రంగారావు అన్నారు. గురువారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి పార్లమెంట్ నాయకులు వాసిరెడ్డి చలపతిరావు అధ్యక్షతన నిర్వహించిన 'మణుగూరు నూతన ప్రెస్ క్లబ్ కమిటీ పిండిగ వెంకట్, మార్తి శ్రీనివాస్, సాబీర్ పాషా లను టిడిపి నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న టిఎన్టియుసి రాష్ట్ర నాయకులు పోటు రంగారావు మాట్లాడుతూ విలువలు కలిగిన జర్నలిజం తోనే సమాజం మనుగడ సాధిస్తుందని, మెరుగైన సమాజం కోసం పాత్రికేయులు నిరంతరం కృషి చేయాలన్నారు. పత్రిక విలువలు వాటి విధానాలను నేటి సమాజానికి అందించి సమాచార విజ్ఞానాన్ని తెలుసుకొని పాత్రికేయులు మరింత ముందుకు కొనసాగాలని ఆయన ఆకాంక్షించారు. అలాగే రాబోవు రోజుల్లో తెలంగాణలో కూడా తెలుగుదేశం పార్టీ తిరుగులేని శక్తిగా ఎదుగుతుందని పినపాక నియోజకవర్గంలో బలంగా ఉన్నామని రేపు స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ పూర్వ వైభవం చాటుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నేతలు వట్టం నారాయణ దొర, టిఎన్టియుసి నాయకులు గల నాగభూషణం, మాజీ సర్పంచ్ బచ్చల భారతి, మళ్లీడి లోకేష్, పూర్ణ, హరి, యార్లగడ్డ రాజా, మల్లంపటి రాజేశ్వరరావు, చావా రామారావు, బచ్చల సుమేష్, వాసు పొడుతూరు రవీందర్, మహిళా నేతలు ఎస్.కె కమురునిషా బేగం, చావా శ్రీదేవి, రమా తదితర పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యాశాఖ మంత్రి నారా లోకేష్
## జన్మదిన వేడుకలు

**పులివెందుల జనవరి 23 సూర్య న్యూస్:** పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బిటెక్ రవి) ఆదేశాలమేరకు పులివెందుల తెలుగుదేశం



కార్యాలయంలో తుంగభద్ర ప్రాజెక్ట్ హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి అజ్జుగుట్టు రవితేజ రెడ్డి, పుప్పాల వర్ధన్ రెడ్డి, ఆధ్వర్యంలో నవ యువనాయకుడుతెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి, నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకొని పులివెందుల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కేక్ కటింగ్ చేశారు.ఈ సందర్భంగా టీడీపి నాయకులు మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ ఎప్పటికప్పుడు ప్రజలను ప్రజల సమస్యల కోసం పాటుపడుతూ తన ప్రత్యర్థులకు ముచ్చెమటలు పట్టిస్తున్న ముందుకు సాగుతున్న మా యువ నాయకుడు కి ఆయురారోగ్యాలు నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఉండాలని ఆ దేవుని ప్రార్థిస్తూనము, మరెన్నో పుట్టినరోజులు చేసుకోవాలని పార్టీ నాయకులు అన్నారు. కార్యక్రమంలో జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి అక్కుల గారి విజయ్ కుమార్ రెడ్డి, పులివెందుల టీడీపీ పట్టణ అధ్యక్షుడు అన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి గంగాధర్ రెడ్డి నల్లగారి భాస్కర్ రెడ్డి తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ను కలిసిన ఆలూరు నియోజకవర్గం
# జనసేన పార్టీ ఇంచార్జి తెర్నేకల్ వెంకప్ప

**ఆలూరు నియోజకవర్గ అభివృద్ధి,ప్రజా సమస్యలను వివరించిన జనసైనికుడు**

**కర్నూలు జనవరి 23 సూర్య న్యూస్:** జనసేన పార్టీ అధిష్టానం మేరకు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ భాషని ఆలూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి తెర్నేకల్ వెంకప్ప కలిశారు. కలెక్టర్తో కలిసి ఆలూరు నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సమస్యలపై వివరణాత్మక చర్చలు నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి సంబంధించి కొన్ని ముఖ్యమైన అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అందులో ముఖ్యంగా ఆలూరు నియోజకవర్గంలో అభివృద్ధి జరగాలంటే వ్యతిరేక ఆలోచనలను మార్చడం ఎంతో అవసరమన్నారు. చెరువులు, భూములు అక్రమంగా స్వాధీనం చేసుకుంటున్నారనీ, ఇది నిరోధించకపోతే నియోజకవర్గ అభివృద్ధి మరింత వెనుకబడి పోతుందనీ, వ్యవస్థ కఠినంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.నాలుగు గోడల మధ్య ఉపాధి నిధులను వాడటం వల్ల సీఎం మరియు డిప్యూటీ సీఎం ల విజన్ నీరుగారిపోతుందన్నారు. ఈ నిధులను పారదర్శకంగా ఉపయోగించాలని సూచించారు. ఆలూరు నియోజకవర్గంలో రాజకీయంగా కొందరు పైసా వసూలు రాజకీయాలు



చేస్తున్నారని మండిపడ్డారు.వైకాపా 2.0 విధానాలు అమలు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయనీ,ప్రజలు దానికే సహనం కోల్పోతున్నారన్నారు.కొందరు ఎంపిపిలు,సర్పంచ్‌లు అభివృద్ధికి ఆటంకం కలిగిస్తున్నారనీ,వారు ప్రోటోకాల్‌ను పాటించకుండా అధికారులను బెదిరిస్తున్నారనీ,దీనికి సంబంధించి చర్యలు తీసుకోవాలన్నారు.ఆలూరు నియోజక వర్గంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కోరారు. జనసేన పార్టీ తరపున ఎన్డీఏ భాగస్వామ్యంతో కలసి అభివృద్ధి పై దృష్టి పెట్టాలని కలెక్టర్ కు వారు విజ్ఞప్తి చేశారు. ప్రతీ సమస్యను సీఎం మరియు డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకెళ్లే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు.ఈ అంశాలపై కలెక్టర్ రంజిత్ భాష సానుకూలంగా స్పందించి అవసరమైన చర్యలు తీసుకుంటామని, అభివృద్ధి విషయంలో కలిసి కట్టుగా పనిచేద్దామని చర్చించారు.

### నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్టూడెంట్స్ యూనియన్ అధ్యక్షులుగా
## దేవరపల్లి నక్కా నారప్ప నియామకం

**గుంతకల్లు జనవరి 23 సూర్య న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్టూడెంట్స్ యూనియన్ నియోజకవర్గ అధ్యక్షులు గా పామిడి మండలం దేవరపల్లి గ్రామానికి



చెందిన నక్కా నారప్ప ని ఎంపిక చేసినట్లు వైసిపి కేంద్ర కార్యాలయం నుంచి బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు.అనంతరం నక్కా నారప్ప మాట్లాడుతూ తన పై విశ్వాసంతో తనకు ఇచ్చిన బాధ్య తలను సమర్థవంతంగా నిర్వర్తిస్తానన్నారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం పై రాజీలేని పోరాటాలు చేస్తామన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండ గడుతూ చంద్రబాబునాయుడు విద్యార్థులు, నిరుద్యోగులకు చేసిన మోసాన్ని వివరిస్తూ క్షేత్రస్థాయిలో యువజన విభాగాన్ని బలోపేతం చేసి వైఎస్ జగన్ ను సిఎం ను చేయడమే లక్ష్యంగా పని చేస్తానన్నారు. ఈ సందర్భంగా మాజి సీఎం జగన్ మోహన్ రెడ్డి కి అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి కి గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే వై. వెంకట్రామిరెడ్డి కి మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ నైరుతి రెడ్డి కి మంజునాథ్ రెడ్డి కి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

### నేతాజీ సుభాష్ చంద్రబోస్ జీవిత ఆలోచన విధానాలు
## నేటి యువతకు ఎంతో ఆదర్శం

**ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**

**మిర్యాలగూడ టౌన్ జనవరి 23సూర్య న్యూస్ :** మిర్యాలగూడ పట్టణంలోని గాంధీ నగర్ నందు అంబేద్కర్ యువజన సంఘం మిర్యాలగూడ పట్టణ కమిటీ వారి





ఆధ్వర్యంలోనిర్వహించిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129 వ జయంతి వేడుకల్లో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి.వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నేతాజీ పాఠశాల విద్యార్థులకు బిస్కెట్ ప్యాకెట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేతాజీ జీవితం వారి ఆలోచన విధానాలు నేటి యువతకు ఎంతో ఆదర్శం అని అన్నారు.అజాద్ హింద్ ఫౌజ్ ఏర్పాటు చేసి స్వతంత్రం కోసం వారు చేసిన కృషిని వారి పోరాటస్ఫూర్తిని భావితరాలకు తెలియజేయాలి అన్నారు.వారి జయంతి సందర్భంగా వారిని స్మరించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం కమిటీ సభ్యులు,కాంగ్రెస్ నాయకులు, బి ఎల్ ఆర్ బ్రదర్స్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్
# జయంతి వేడుకలు

**హొళగుంద జనవరి 23 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక నేతాజీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గురువారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను



పాఠశాల నిర్వాహకులు కరస్పాండెంట్ గోపీనాథ్,హెడ్మాస్టర్ మల్లికార్జున మరియు సిబ్బంది,విద్యార్థులు కలిసి నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరంపాఠశాల నిర్వాహకులు ఉపాధ్యాయులు మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు.విధ్యార్థులు భారత దేశం విముక్తి కోసం ప్రాణాలర్పించిన యోధుల గూర్చి తెలుసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మంత్రి లోకేష్ పుట్టినరోజు వేడుకలు

**గోరంట్ల జనవరి 23 సూర్య న్యూస్** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా శాఖ మంత్రి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ 42 వ జన్మదిన వేడుకలు గోరంట్ల మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు.




గురువారం గోరంట్ల మండల పరిధిలోగల బూదిలి ప్రభుత్వ జిల్లా పరిషత్ హై స్కూల్ నందు విద్యార్థుల నడుమ బర్తడే కేక్ నుకట్ చేసి విద్యార్థులకు పంచి పెట్టి మంత్రి నారా లోకేష్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు . అలాగే 400 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేసి వారి అభిమానాన్ని చాటుకున్నారు .ఈ సందర్భంగా తెలుగుదేశం నాయకులు మాట్లాడుతూ యువగళం పాదయాత్రతో టిడిపి ను అధికారంలోకి తీసుకువచ్చి తండ్రికి తగ్గతనయుడుఅనినిరూపించారు అన్నారు . అలాగే కార్యకర్తల సంక్షేమ నిధిని ఏర్పాటు చేసిన మొదటి నాయకుడు నారా లోకేష్ అని కొనియాడారు. యువగళం పాదయాత్రతో రాష్ట్ర ప్రజల అభిమానాన్ని పొందడం ద్వారా పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారన్నారు. పార్టీలో కష్టపడి పనిచేసిన ప్రతిఒక్కరికీ తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సోమశేఖర్, సీనియర్ నాయకులు బాలకృష్ణ చౌదరి, మాజీ సర్పంచ్ నరేష్ కుమార్, ఉత్తమ్ రెడ్డి, నిమ్మల శ్రీధర్, జవకుల దీన్నే సుబ్బారెడ్డి, బీరే వేణుగోపాల్ రాయల్, గిరిధర్ గౌడ్, అజంతుల్లా,పచ్చా అశోక్, వృషభ దేవుడు, కసిరెడ్డిపల్లి రాజారెడ్డి, కిషోర్ రాయల్,బూదిలి బ్రహ్మచారి, లక్ష్మీపతి, బిజెపి మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ, బొట్టు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

### వేద పాఠశాల ముగ్గురు విద్యార్థులు డ్రైవర్ రోడ్డు ప్రమాదం జరిగి,చనిపోయిన కుటుంబ బాధితులకు
# ఉద్యోగ,ఆర్థికంగా మంత్రాలయం మఠం వారు ఆదుకోవాలి

**మంత్రాలయం జనవరి 23 సూర్య న్యూస్** జై భీమ్ ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి గర్జీ హనుమన్న మాదిగ ఆధ్వర్యంలో నేడు మంత్రాలయం పీఠాధిపతుల కు , తహసీల్దార్ కు అర్జీ ఇచ్చి ఈ సందర్భంగా జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ మాట్లాడుతూ కర్నూలు జిల్లా మంత్రాలయం గురు సార్వభౌమ వేద పాఠశాల విద్యార్థులు ముగ్గురు, డ్రైవర్ మొన్నటి దినమున కర్ణాటకలో రోడ్డు ప్రమాదంతో చనిపోవడం జరిగింది. వీరి కుటుంబాలకి మంత్రాలయం మఠంలో ఉద్యోగాలు,ప్రతి కుటుంబానికి 10 లక్షలు ఎక్స్‌గ్రేషియో, క్షతగాత్రులకు ఒక్కొక్కరికి 5 లక్షలు ఆర్థిక సాయం ఇప్పించి, ప్రభుత్వం నుండి కూడా 10 లక్షల ఇవ్వాలని కోరుతూ.... కర్నూలు జిల్లా మంత్రాలయం వేద పాఠశాల విద్యార్థులు 21-01-2025 వ తేదీన కర్ణాటక రాష్ట్రం హంపిలోని శ్రీ నరహరి తీర్థుల ఆరాధన మహోత్సవాలకు తూఫాన్ లో బయలుదేరారు. ఈ క్రమంలో సింధనూరు సమీపమునందు టైరు పేలి,అదుపుతప్పి,బోల్తా పడింది. ఈ ప్రమాదంలో వాహనం నుజ్జు కావడంతో అందులోన వేద పాఠశాల విద్యార్థులు ముగ్గురు 1. అభిలాష 2. హైవదన 3. సుజేంద్రతో పాటు డ్రైవర్ శివ నలుగురు అక్కడకక్కడే దుర్మరణం చెందారు. మరో ఆరుగురు





విద్యార్థులు తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ సంఘటన చాలా బాధాకరం. ఇలాంటి సంఘటనలు మరోసారి వేద పాఠశాలలో జరగకుండా జాగ్రత్తలు తీసుకొని చనిపోయిన బాధితులకు ఒక్కొక్క కుటుంబానికి 10 లక్షలు ఆర్థిక సాయం, మంత్రాలయం మఠంలో ఉద్యోగాలు, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం,ఒక్కొక్కరికి 5 లక్షల ఆర్థిక సాయం అందించేవిధంగా చర్యలు చేపట్టి, రాష్ట్ర ప్రభుత్వం నుండి కూడా చనిపోయిన బాధిత కుటుంబాల ఒక్కొక్కరికి 10 లక్షలు రూపాయలు ఎక్స్‌గ్రేషియో ఇవ్వాలని మాట్లాడి, బాధితులకు న్యాయం జరిగేంత వరకు జై భీమ్ ఎమ్మార్పీఎస్ సంఘం గల్లి నుండి ఢిల్లీ వరకు పోరాటం చేస్తుందని మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో జై భీమ్ ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా కార్యదర్శి మాదిగరత్నం, జై భీమ్ ఎమ్మార్పీఎస్ మంత్రాలయం నియోజకవర్గ ఇన్చార్జి సంఘటి యోహాను మాదిగ,జై భీమ్ ఎమ్మార్పీఎస్ మంత్రాలయం మండల అధ్యక్షుడు గాడిమోడి నరసింహులు మాదిగ, జై భీమ్ ఎమ్మార్పీఎస్ మంత్రాలయం మండల నాయకులు సురేష్, నారాయణ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో నూతన సిమెంట్ రోడ్డును ప్రారంభించిన

# ఎమ్మెల్యే సత్యానందరావు





**రావులపాలెం జనవరి 23సూర్య న్యూస్ :** ప్రతి గ్రామం రోడ్లు వేసి అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు.మండలంలో పొడగట్లపల్లి గ్రామంలో రామాలయం ఏరియానందు 15 లక్షల రూపాయల తో నూతనంగా నిర్మించిన సిమెంట్ రోడ్డు, డ్రెయిన్ ను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ, మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుత్తుల పట్టాభి రామారావు, తెలుగు యువత చిలువూరి సతీష్ రాజు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుండెపోటుతో మరణించిన వ్యక్తిని పరామర్శించిన కోడుమూరు

## వైసిపి ఇంచార్జ్ ఆదిమూలపు సతీష్ , సమన్వయకర్త కోట్ల హర్షవర్ధన్ రెడ్డి

**సి.బెలగల్ జనవరి 23 సూర్య న్యూస్ :** కోడుమూరు నియోజకవర్గంలోని సి బెలగల్ మండలలోని పరదిలోని చింతమానుపల్లి గ్రామానికీ చెందిన గొల్ల పెద్ద భీమన్న





గుండెపోటుతో మరణించారు అని గ్రామ నాయకులు మహానంది ద్వారా సమాచారం రావడంతో మాజీ కుడా చైర్మన్, కోడుమూరు నియోజవర్గ వైయస్సార్సీపి సమన్వయకర్త కోట్ల హర్షవర్ధన్ రెడ్డి గారు, కోడుమూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జి డాక్టర్ ఆదిమూలపు సతీష్ గారు పెద్ద భీమన్న పార్థవదేవానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారితోపాటు మండల కన్వీనర్ సోమశేఖర్ రెడ్డి, సి బెలగల్ సర్పంచ్ పాండురంగన్న, కో ఆప్షన్ మెంబర్ మొల్ల హోరన్, మండల కార్యదర్శి వెంకటేష్, రామచంద్రారెడ్డి, బాయకటి మద్దిలేటి, నరసింహులు, మండల వైఎస్ఆర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మైనర్ పిల్లలు వాహనాలు నడపరాదు

### వెహికల్ ఇన్స్పెక్టర్ బి వి ప్రసాద్

**పులివెందుల జనవరి 22 సూర్య న్యూస్:** మైనర్ పిల్లలు వాహనాలు నడపరాదని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి.వి ప్రసాద్ పేర్కొన్నారు, జాతీయ రహదారి భద్రత




వారోత్సవాల సందర్భంగా పులివెందుల పట్టణంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా, ట్రాఫిక్ సిఐ హాజీవలి మాట్లాడుతూ వాహనం నడిపే ప్రతి ఒక్కరు కూడా జాగ్రత్త వహించాలి అలాగే లైసెన్స్ వాహన పత్రాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు, టూ వీలర్ నడిపే వాహనదారులు తప్పనిసరి ఎలిమెంట్లు ధరించాలని, హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాదాలను అరికట్టవచ్చని, అన్నారు.

## ఘనంగా చిన్న పిల్లల డాక్టర్ ఈ సి గంగిరెడ్డి

# జయంతి వేడుకలు

**పులివెందుల జనవరి 23 సూర్య న్యూస్:** పట్టణంలోని స్థానిక శ్రీనివాస థియేటర్ సమీపంలోనీ మెకానిక్ శేఖర్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా ఈ సి గంగిరెడ్డి




జయంతి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం లో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం స్థానిక అంధుల ఆశ్రమం నందు అంధులకు స్వీట్ లు పంపిణీ చేశారు, ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు , కార్యక్రమం లో మునిసిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ చిన్నప్ప, పట్టణ కన్వీనర్ లు హాల్ గంగాధర్ రెడ్డి, హఫీజ్, నూర్ భాషా రాష్ట్ర అధ్యక్షులు రసూల్, జేసీఎస్ కన్వీనర్ పార్నపల్లి కిషోర్, సీనియర్ నాయకులు ఏర్వ వెంకట సుబ్బయ్య,కౌన్సిలర్ లు గండి రాము, ఖాదర్,కో ఆప్షన్ చంద్రమౌళి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కోళ్ల భాస్కర్, నాయకులు హరి,రాయుడు, మొహమ్మద్,మెకానిక్ శేఖర్,శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## లోకేష్ పుట్టిన రోజు సందర్భంగా హాస్టల్ విద్యార్థులకు

# కేక్ కట్ చేసి విద్యార్థులకు పంపిణి

**ప్రొద్దుటూరు జనవరి 23 సూర్య న్యూస్:** స్థానిక పట్టణ పరిధిలోని నడింపల్లె ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ విద్యార్థుల వసతి గృహం నందు తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన



కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా హాస్టల్ విద్యార్థులతో కలసి కేక్ కట్ చేసి విద్యార్థులకు పంపిణి చేసిన యువనాయకుడు బచ్చల వీరప్రతాప్, సుభాష్ చంద్రబోస్ జన్మదినం సందర్బంగా హాస్టల్ ప్రాంగాణంలో వారి చిత్రపటానికి పూలమాలను వేసి దేశానికి వారు చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ వైయస్ జబీబుల్లా, విద్యార్థి సంఘ నాయకులు రెడ్డి సుధీర్, రాజేష్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# పాడి రైతులకు అండగా ప్రజా ప్రభుత్వం : ఎమ్మెల్యే సత్యానందరావు

## పొడగట్లపల్లి గ్రామంలో పశు ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**రావులపాలెం జనవరి 23సూర్య న్యూస్ :** పాడిరైతులకు అండగా తెలుగుదేశం,జనసేన,భాజపా ఎన్డీయే ప్రభుత్వం నిలుస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు.రావులపాలెం మండలం పొడగట్లపల్లి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పశు ఆరోగ్య శిబిరాన్ని ఎమ్మెల్యే సత్యానందరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పాడి రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.అందులో భాగంగా పశువులకు ఈ నెల 31 వ తేదీ వరకు ఈ పశు ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమంలో ఉచిత పశు వైద్య శిబిరాలు,నట్టల నివారణ కార్యక్రమం,వ్యాధి నిరోధక టీకాల ,అవగాహనా సదస్సులు,పశుపోషకుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న వివిధ పథకాలు కార్యక్రమాలు,గోకులం షెడ్లఏర్పాటు,బహువార్షిక పశు గ్రాసాల సాగు,సంచార పశుఆరోగ్య సేవా వాహనాలు,పశు





భీమా పథకం,పశుపోషకులకు నాణ్యమైన ఇన్ పుట్స్ సరఫరా,పశు కిసాన్ క్రెడిట్ కార్డు,లింగ నిర్ధారిత వీర్యం,పిండ మార్పిడి పరిజ్ఞానం వంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా రైతులకు మేలు జరుగుతుందని చెప్పారు. నియోజకవర్గంలో పాడి రైతులంతా ఈ సేవలను ఉపయోగించుకోవాలనికోరారు. అనంతరం పాడి రైతులకు ఉచిత మందులను ఎమ్మెల్యే సత్యానందరావు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, గుత్తుల పట్టాభి రాంబాబు, చిలువూరి సతీష్ రాజు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దీన బంధు ఆశ్రమంలో నారా లోకేష్

# జన్మదిన వేడుకలు

**లింగాల జనవరి 23సూర్య న్యూస్:** మండలం లో లింగాల గ్రామంలో ఉన్న దీన బంధు ఆశ్రమం లో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర మంత్రివర్యులు నారా



లోకేష్ జన్మదినం సందర్భంగా ఆశ్రమంలోని వృద్ధులకు పండ్లు ,స్వీట్లు మరియు వారికి కావాల్సిన సరుకులు అందించిన శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి సతీమణి భూమిరెడ్డి ఉమాదేవి మరియు కుమారుడు భూమిరెడ్డి మణికంఠ రెడ్డి అనంతరం వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులను పలకరిస్తూ వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం వృద్ధాశ్రమంలోని వృద్ధులు వారి సమస్యలు భూమిరెడ్డి ఉమాదేవి దృష్టికి తీసుకురావడం జరిగింది.వారి సమస్యలు విన్న ఉమాదేవి శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ద్వారా వీరి సమస్యలన్నిటిని ప్రభుత్వం మరియు అధికారుల దృష్టికి తీసుకెళ్లి అలాగే పింఛన్ కూడా ఏర్పాటు చేయిస్తానని ఆమె వారికి హామీ ఇవ్వడం జరిగింది.

## కేతవీరునిపాడు లో లేగ దూడల

# అందాల పోటీలు

**నందిగామ జనవరి 23 సూర్య న్యూస్:** మండలం లో కేతావీరులపాడు లో పశు సంవర్ధక శాఖ వారి ఆద్వర్యంలో పశు వైద్యశిబిరంతో పాటు లేగదూడల అందాల పోటీల



కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాడి రైతులు 47 తాగ దూడలను ప్రదర్శించడం జరిగినది.ఇందులో భాగంగా వచ్చిన లేగ దూడలకు అందాల పోటీలు నిర్వహించి మంచి లక్షణాలు మరియు ఆరోగ్యంగా ఉన్న మండలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు పశు సంభర్భక శాఖ జాయింట్ డైరెక్టర్ చేతుల మీదుగా బ ు్ ు క్ రి ం చ్ డ్ ం జరిగినది.వీటితో పాటు పాల్గొన ప్రతియొక్క లేగ దూడ రైతుకు ప్రోత్సాహిక బహుమతితో పాటు ఆరోగ్యంగా ఉండుటకు ఆవర్ టానిక్ మరియు మినరల్ మిక్చర్ బా హుకరించడం జరిగినది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నెలకుదిటి శిరిష, ఉమ్మడి కృష్ణాజిల్లా గొర్రెల మేకల పెంపక సంరక్షణ సంఘ చైర్మన్. కృష్ణ.పశు సంవర్ధక శాఖ జి.డి హనుమంతురావు , డి.డి వెస్లీ , ఏ. డి.కృష్ణమూర్తి , వెంగళరావు . డాక్టర్ చంద్రశేఖర్ నాయక్ విజయ డైరీ డైరెక్టర్ నెలకుదిటి నాగేశ్వరరావు మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పులివెందులలో ఘనంగా నారా లోకేష్

# జన్మదిన వేడుకలు



**పులివెందుల జనవరి 23 సూర్య న్యూస్:** మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు పులివెందుల నియోజకవర్గగా టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. గురువారం స్థానిక పులివెందుల పట్టణంలోని ఎమ్మెల్సీ కార్యాలయంలో భూమి రెడ్డి రామ్ గోపాల్ రెడ్డి, ఆధ్వర్యంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు, ఘనంగా నిర్వహించారు, కేక్ కట్ చేసి, అనంతరం టిడిపి శ్రేణులతో బైక్ ర్యాలీ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో తెదేపా జిల్లా కార్యదర్శి మైసూర రెడ్డి, పట్టాల బాబు రెడ్డి, జి.వి రమణ యాదవ్, మహేశ్వర్ రెడ్డి, బాలిరెడ్డి, మరి కొంతమంది టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నారా లోకేష్ జన్మదిన సందర్భంగా

# విగ్రహానికి పూలమాలలు

**పామిడి జనవరి 23 సూర్య న్యూస్** పట్టణంలో ఉన్నటువంటి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు మాజీ ముఖ్యమంత్రి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి మాజీ ఎమ్మెల్యే ఆర్ జితేంద్ర గౌడ్ ఆదేశాల మేరకు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినం



సందర్భంగా కేక్ కట్ చేసి తెలుగు దేశం పార్టీ ఐక్యత వర్ధిల్లాలి ఎన్టీఆర్ అమరహి అమరహై అంటూ నారా లోకేష్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేసి సంబరాలు చేసుకున్నారు అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ కౌన్సిలర్ ఉప్పర రామాంజనేయులు పట్టణ కన్వీనర్ జింకల రామకృష్ణ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కోసం నారా లోకేష్ ఎనలేని కృషి చేసి వెల్లా కిలోమీటర్లు పాదయాత్ర చేసి నేనున్నానని కార్యకర్తలకు భరోసా కల్పిస్తూ కష్టాలు అనుభవించి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాజి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అడుగడుగున్న కష్టాలు పెట్టిన ఏమాత్రం వెనకడుగు వేయకుండా ఎక్కడ అధైర్య పడకుండా ప్రతి ఒక్క కార్యకర్త కష్టాలు తెలుసుకొని నేనున్నానని ముందుకు సాగిన ధైర్యం నిలిపిన నారా లోకేష్ ఎందుకంటే గతంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఎక్కడ తిరగకుండా లేనిపోని కేసులు పెట్టే సమయంలోనే తెలుగు దేశం పార్టీ పని అయిపోయిందని కొంతమంది వైయస్సార్ నాయకులు ఆరోపణలు చేసిన అవేమీ పట్టించుకోకుండా కేసులకు భయపడకుండా ఉండాలి కచ్చితంగా 2024 అధికారంలోకి వస్తామని చెప్పాడు చేసి చూపించారు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఉన్నంతవరకు ఎవరే గాని పార్టీని భూస్థాపితం చేయలేరని భరోసా కల్పించి అధికారంలో దానికి ఎన్నో కష్టాలు పడిన నాయకుడు ఐటీ శాఖ మంత్రీ నారా లోకేష్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షుడు బాలరాజు, మస్తాన్,రవినాథ్ గౌడ్ ,దాదావలి, జనసేన పార్టీ నాయకులు వడ్డే రాము,సరోజమ్మ, మురళి, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపేట నియోజకవర్గంలో ఘనంగా నారా లోకేష్ పుట్టిన రోజు వేడుకలు

## రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద కేక్ కటింగ్ చేసి వృద్ధులకు దుప్పట్లు,పళ్లు

## రావులపాలెం హైస్కూల్లో పుస్తకాలు,పెన్నులు పంపిణీ పాల్గొన్న ఎమ్మెల్యే బండారు

**రావులపాలెం జనవరి 23సూర్య న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ లోనే కాదు యావత్తు దేశంలోని తెలుగు ప్రజలు యువతకు స్ఫూర్తి దాయకుడు నారా లోకేష్ అని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు.తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,మానవ వనరుల అభివృద్ధి, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ,ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్,రియల్ టైమ్ గవర్నెన్స్ శాఖ మంత్రి నారా లోకేష్ పుట్టిన రోజు సందర్భంగా రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఏర్పాటు చేసిన కేక్ ను కటింగ్ చేసి వృద్ధులకు దుప్పట్లు పళ్ళు ఎమ్మెల్యే సత్యానందరావు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో సత్యానందరావు మాట్లాడుతూ గతంలో మంత్రిగా పని చేసిన లోకేష్ తన శాఖలో వినూత్న మార్పులు తెచ్చి ప్రజల మన్ననలు పొందారని కొనియాడారు.అనంతరం పార్టీ కష్ట కాలంలో ఉన్న సమయంలో పార్టీ బాధ్యతలు భుజాన వేసుకుని యువగళం పాదయాత్రతో పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపిన లోకేష్ యువతకు భరోసా



కల్పించారని గుర్తు చేశారు.నేడు అధికారంలోకి వచ్చిన వెంటనే మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి రాష్ట్ర భవిష్యత్తు కోసం కృషి చేస్తూ నేడు దావోస్ లో పెట్టుబడుల కోసం వేట సాగిస్తున్నారని తెలిపారు.రాష్ట్ర భవిష్యత్తుకు భరోసాగా నిలిచే లోకేష్ కు పుట్టినరోజు శుభాకాంక్షలను ఎమ్మెల్యే సత్యానందరావు తెలిపారు.రావులపాలెం హైస్కూల్లో పుస్తకాలు,పెన్నులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న సత్యానందరావు నారా లోకేష్ పుట్టిన రోజును పురస్కరించుకుని రావులపాలెంలోని ఎస్ వి ఎస్ జిల్లా ప్రజా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు, పరీక్ష రాసుకోవడానికి అట్టలు,పెన్నులు సత్యానందరావు పంపిణీచేశారు.రావులపాలెంలో అంధుల హాస్టల్ లో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రావులపాలెంలో గల శుభోదయ అంధుల హాస్టల్ లో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే సత్యానందరావు ప్రారంభించి వారికి దగ్గరుండి భోజనాలను వడ్డించడం జరిగింది. రాష్ట్ర రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ,గుత్తుల పట్టాభి రామారావు, అమలాపురం తెలుగు యువత చిలువూరి సతీష్ రాజు,బండారు సంజీవ్, శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ కేతా శ్రీనివాస్, కూటమి నాయకులు, కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# నియోజకవర్గస్థాయి జాతీయ ఓటర్ల దినోత్సవం

**కొవ్వూరు జనవరి 23 సూర్య న్యూస్ :** మండలంలోని కొవ్వూరు లో ఉన్న ఏబీఎన్ అండ్ పి ఆర్ ఆర్ డిగ్రీ కళాశాలలో కూడా నియోజకవర్గస్థాయి జాతీయ ఓటర్ల దినోత్సవంనకు సంబంధించి వ్యాసరచన మరియు డిబేట్ కాంపిటేషన్ కార్యక్రమం నియోజకవర్గ స్లీప్ కోఆర్డినేటర్ జోడాల వెంకట్ ఆధ్వర్యం జరిగినది ముఖ్యఅతిథిగా కొవ్వూరు తహాసిల్దార్ ప్రసాద్ విచ్చేసి విద్యార్థుల పోటీ లను తిలకించారు ఈ కార్యక్రమాన్ని ఆద్యంతం చేపట్టిన కళాశాల ప్రిన్సిపల్ డా యం రామ్మోహన్ , వైస్ ప్రిన్సిపల్ డా . రమేష్ ఎల్లాప్రగడ, మరియు జడ్జిలుగా ఏ . రాణి మరియు టీ. శ్రీనివాస్ లను తహసిల్దార్ ప్రసాద్ అభినందించారు నియోజక వర్గ కో ఆర్డినేటర్ మాట్లాడుతూ ఈరోజు వ్యాసరచన మరియు డిబేట్ కాంపిటేషన్ లలో విజేతలు అయిన వారికి జూనియర్స్, సీనియర్స్ విభాగంలో మొదటి ద్వితీయ తృతీయ స్థానాల సంప్రదించిన విద్యార్థిని విద్యార్థులకు నియోజకవర్గ ఎలక్ట్రాన్ అధికారి మరియు రెవెన్యూ డివిజనల్ అధికారి అయిన రాణి సుస్మిత గారి చేతులమీదుగా ప్రశంసా పత్రాలను జాతీయ వాటర్ దినోత్సవ సందర్భంగా ఈనెల 25వ తారీఖున జరిగే కార్యక్రమంలో వారికి అందిస్తారని అన్నారు. ఈ కార్యక్రమానికి మూడు మండలాల నుండి విచ్చేసిన ఉపాధ్యాయులకు విద్యార్థిని విద్యార్థులకు కళాశాల యాజమాన్యానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్టు వెంకట్ అన్నారు ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు మరియు ఉన్నత భారత అభియాన్ కార్యకర్తలు పాల్గొన్నారు .




## ప్రేమ వ్యవహారంలో జరిగిన సంఘటనపై
# చట్ట ప్రకారం వ్యవహరిస్తాం

**: సత్యసాయి జిల్లా ఎస్పీ వి.రత్న**

**గోరంట్ల జనవరి 23 సూర్య న్యూస్** మండల పరిధిలోని నార్సింపల్లి గ్రామంలో ఒక ప్రేమ వ్యవహారంలో జరిగిన సంఘటనపై చట్ట ప్రకారం వ్యవహరిస్తామని గురువారం జిల్లా ఎస్పీ వి.రత్న తెలిపారు. ఇటీవల జరిగిన ఈ సంఘటనపై జిల్లా ఎస్పీ పెనుగొండ డిఎస్పి కార్యాలయంలో ఇరు కుటుంబాల వారితో మాట్లాడి జరిగిన సంఘటనపై విచారణ చేపట్టారు. దాడికి దారి తీసిన కారణా లను కూడా పోలీస్ అధికారులతో ఆరా తీశారు. గ్రామానికి చెందిన అమ్మాయి అబ్బాయిలు ప్రేమ వ్యవహారంలో మైనరైన అమ్మాయిని అబ్బాయి మూడు రోజుల క్రితం అమ్మాయిని తీసుకొని వెళ్లగా అమ్మాయి తరపున బంధువులు మరికొందరు గ్రామస్తులు వారి ఆచూకీ కనుక్కొని ఇద్దరినీ గ్రామానికి తీసుకొచ్చారు. అయితే అమ్మాయిని తీసుకెళ్లారన్న ఆక్రోషంతో, అమ్మాయి బంధువులు కొందరు గ్రామస్తులు కలిసి అబ్బాయిని స్తంభానికి కట్టివేసి కొట్టి దాడి చేశారన్న సంఘటన చోటు చేసుకుంది ఈ సంఘటన పై జిల్లా ఎస్పీ సీరియస్ గా పరిగణించి గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసు అధికారులకు ఆదేశించారు. వెంటనే పెనుగొండ డిఎస్పి వెంకటేశ్వర్లు సిఐ శేఖర్ సిబ్బందితో గ్రామానికి వెళ్లి రెండు కుటుంబాల వారికి రక్షణ కల్పిస్తూ ఎటువంటి సంఘటనలు జరగకుండా భద్రతా చర్యలు చేపట్టారు. ప్రేమ వ్యవహారం గ్రామంలో ఎలాంటి సంఘటనలు తలెత్తకుండా ఎస్పీ గురువారం డీఎస్పీ కార్యాలయంలో ఇరువురు బాధితులతో మాట్లాడి గ్రామంలో ఇలాంటి సంఘటనలు జరగకుండా గట్టి చర్యలు తీసుకుంటామని ఎస్పీ రత్న తెలియజేశారు. అలాగే మైనరైన అమ్మాయిని తీసుకెళ్లిన అబ్బాయిపై పోక్సో కేసు నమోదు చేయడంతో పాటు, అబ్బాయి పై దాడి పాల్పడిన వారిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయడం జరిగిందని నమోదు చేసినట్లు పెనుగొండ డిఎస్పి వెంకటేశ్వర్లు సిఐ శేఖర్ తెలిపారు.





# భావితరాల భవిష్యత్తు బాసటగా నారా లోకేష్

**- వైకుంఠం శివ ప్రసాద్ , జ్యోతి దంపతులు**

**ఆలూరు రూరల్ జనవరి 23 సూర్య న్యూస్:** భావితరాల భవిష్యత్తుకు బాసటగా ఐటి, మరియు విద్య శాఖ మంత్రి నారా లోకేష్ నిలుస్తున్నారని రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్, జ్యోతి దంపతులు అన్నారు. ఈ సందర్భంగా ఆలూరు పట్టణంలోనివారి స్వగృహం నుండి కార్యకర్తలు అభిమాను లతో కలిసిభారి బైక్ ర్యాలీ నిర్వహించి, ఆదోని రోడ్డు సమీపంలొ ఉన్న సాయి బాబా మందిరం, కోటవీధిలొ వెలసిన సుంకుల పరమేశ్వరి ఆలయం నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య శాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ జన్మదిన సంధ్బంగా ఆలయాల నందు ప్రతేక పూజలు నిర్వహించి, కేసును కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు. ఈ ర్యాలీలో ముఖ్య అతిథులుగా వారితోపాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ ఛైర్మన్ కప్పట్రాల బోజమ్మ టీడీపి సీనియర్ నాయకులు రామచంద్ర నాయుడు యువ నాయకులు పాల్గొని, యువతరమై నినదిస్తూ పసుపు జెండా అభ్యున్నతి ధ్యేయంగా భావితరాల భవిష్యత్తు బాసటగా ప్రతి కార్యకర్తకు అండ దండగ నారా లోకేష్ నిలుస్తున్నారన్నారు. నారా లోకేష్ జన్మదినం సందర్భంగా వైకుంఠం ప్రసాద్, జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి, అడుగడుగునా అడ్డంకుల్ని, తీవ్రమైన అవమానాల్ని ఒంటిచేత్తో ఎదుర్కొంటూ, యువగళం-పాదయాత్ర ద్వారా పెనుసంచలనం సృష్టించి ప్రజల్లో చైతన్యం తీసుకుని వచ్చి, ప్రత్యర్థుల గుండెలదిరేలా తన పదఘట్టంతో చీకటి పాలనను చీల్చిచెండాడి వెలుగుల రాజ్యం సృష్టించి, ప్రజాదర్బార్ ద్వారా రాష్ట్రప్రజల కష్టాలను కన్నీళ్ళను తుడుస్తూ, గత పాలనలో నిరాదరణకు గురైన యువతకు భరోసాగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తూ, తెలుగుదేశంపార్టీ కార్యకర్తలకు అండగా నిలబడి కోటి సభ్యత్వాల కుటుంబ సభ్యులను సమకూర్చి రాష్ట్ర భవిష్యత్తును తన భుజస్కందాలపైన వేసుకున్న నవతరం నాయకుడు మన లోకేశ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో హాలహర్వి జడ్పీటీసీ లింగప్ప, ఆస్పరి మాజీ ఎంపీపీ వెంకటేష్, కృష్ణ, సర్పంచు కిషోర్, రాజశేఖర్, టీడీపీ సీనియర్ నాయకులు చిన్నహ్యాట శేషిగిరి, చౌలరెడ్డి, చిప్పగిరి కన్వినర్ వలి బాషా, హొళగుంద కన్వినర్ తిప్పయ్య, హెబ్బటం విష్ణువర్ధన్ రెడ్డి, తోక వెంకటేష్, ఎర్రిస్వామి, టిఎసి మెంబర్ అట్టేకల్ చిట్టీబాబు, దేవనకొండ కన్వినర్ విజయభాస్కర్ గౌడ్, ఉచ్చీరప్ప, మొలగవెల్లి శీనప్ప, గూళ్యం ప్రకాష్, లింగప్ప, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.






# క్రీడల్లో రాణిస్తే ఉద్యోగాల్లో మంచి అవకాశాలు లభిస్తాయి :ఎమ్మెల్యే కాగిత

**పెడన జనవరి 23 సూర్య న్యూస్ :** క్రీడాలతో శరీర దారుఢ్యం, మానసిక ఉల్లాసం కలుగుతుందని, విద్యార్థి దశ నుంచే క్రీడల్లో పాల్గొనడం వలన ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని పెడన శాసనసభ్యులు ప్రసాద్ అన్నారు. గురువారం కృత్తివెన్ను మండలం సంగమూడి జిల్లా పరిషత్ హై స్కూల్ నందు నియోజకవర్గం స్థాయి ఆటల పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రాథమిక దశనుండే క్రీడలపై ఆసక్తి కలిగి ఉండాలన్నారు. ఇష్టమైన ఆటల్లో రాణించాలన్నారు. క్రీడల్లో రాణిస్తేనే ఉద్యోగాల్లో మంచి అవకాశాలు లభిస్తాయి అని సందర్భంగా తెలిపారు. పాఠశాలల్లో క్రీడల్లో రాణించిన విద్యార్థులు మండల స్థాయి ,జిల్లాస్థాయి ,రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు జాతీయ అంతర్జాతీయ స్థాయికి ఉపయోగపడతాయి అన్నారు. పాఠశాలలో ప్రాథమిక స్థాయి నుంచే క్రీడలను ప్రోత్సహించే విధంగా కృషి చేస్తామని ఆయన తెలిపారు యువకులు కు క్రీడలు ఎంతో ముఖ్యమైన మనీ వాడిని ప్రోత్సహించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది అన్నారు. మండల స్థాయిలో ఆటలాడుకునేందుకు గ్రౌండ్ ఉండేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఎంపీపీ కూనసాని గరుడ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే ఆటల్లో రాణించాలని, చదువుతోపాటు క్రీడల్లో పోటీ తత్వాన్ని అలవర్చుకొని జాతీయ అంతర్జాతీయ స్థాయికి ఎదిగే విధంగా తమకు నచ్చిన క్రీడలను ఎంచుకోవాలన్నారు. క్రీడలతో విద్యార్థుల్లో శరీర దారుఢ్యం తో పాటు మంచి ఆరోగ్యం కూడా కలుగుతుందని ఎంపీపీ అన్నారు. జడ్పిటిసి మైలారత్నకుమారి మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడల్లో నైపుణ్యం ఉంటేనే విద్యార్థులు తమ అనుకున్న గమ్యానికి చేరుకోగలుగుతారన్నారు. స్పోర్ట్స్ కోటలో ఉద్యోగుల సంపాదించుకున్న అవకాశం ఏర్పడు తుందన్నారు. కృత్తివెన్ను మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు గొడుగు తులసిరావు మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులకు క్రీడలను ప్రోత్స హించాలన్నారు. పి ఈ టి ఉపాధ్యాయులు విద్యార్థులకు వారికి నచ్చిన క్రీడలను నేర్పే విధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు, గ్రామ సర్పంచ్, ఎంఈఓ, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మెగా ఉచిత కంటి వైద్య శిబిరం

**ఆలమూరు జనవరి 23సూర్య న్యూస్ :** ఉచిత మెగా కంటి వైద్య శిబిరం కలవచర్ల గ్రామ పంచాయతీ కార్యలయం వద్ద గురువారం నిర్వహించారు. ఓఎన్జిసి రాజమండ్రి అసెట్ వారి సహకారంతో అనుగ్రహ దృష్టిదాన్ సమస్థ (ఢిల్లీ) ఆధ్వర్యంలో వేమగిరి డివైన్ ఐ ఫౌండేషన్, పరమహంస యోగానంద కంటి ఆసుపత్రి సౌజన్యంతో నిర్వహించారు. ఈ కంటి వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ వడ్డి వెంకన్న, ఓఎన్జిసి సిబ్బంది కలిసి నిర్వహించగా, ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో 255 మంది రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా 125 పాల్గొన్నారు. వారికి కళ్ళజోళ్ళు, మందులు, ఐ డ్రాప్స్ అందజేశారు. 30 మంది రోగులను కంటి ఆపరేషన్స్‌కు ఎంపిక చేసి ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి బస్‌లో తరలించారు. గ్రామీణ ప్రాంతాల్లో కంటి వైద్య శిబిరాలు నిర్వహించి, పేదలకు వైద్యసేవలు అందిస్తున్న ఓఎన్జిసి బృందాన్ని స్థానికులు అభినందించారు. కార్యక్రమంలో బి. ఆదిత్యా, పాల్ సింగ్, చిప్ ప్రాజెక్ట్ మేనేజర్ సంజయ్, ఎన్ చంటిబాబు తదితరులు పాల్గొన్నారు.






# స్టాంప్ వెండర్ల అక్రమ దందా..!

## కృత్రిమ కొరత సృష్టించి సొమ్ము చేసుకుంటున్న వైనం..!

## అధికారుల పర్యవేక్షణ లోపమే అంటున్న ప్రజలు..!

**ప్యాపిలి జనవరి 23 సూర్య న్యూస్ :** పట్టణంలో స్టాంప్ వెండర్ల అక్రమ దందా రోజురోజుకీ మితిమీరి పోతుందని, అడ్డుకట్ట వేయాల్సిన అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహారిస్తున్నారని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. స్టాంప్ వెండర్లు ఆడిందే ఆటగ పాడిందే పాటగ వారి దోపిడీ సాగుతోందని మండల ప్రజలు వాపోతున్నారు. ఏ విధమైన ఆస్తులు కొనాలన్న అమ్మాలన్నా బాండ్ల ప్రాముఖ్యత అందరికీ తెలిసిందే. దీన్ని అదునుగా చేసుకున్న ప్యాపిలి పట్టణంలోని స్టాంప్ వెండర్లు కృత్రిమ కొరతను సృష్టించి స్టాంపు వెండర్లు అధిక మొత్తంలో వసూలు చేస్తున్నారు. ప్రశ్నించిన వారికి స్టాంపు పేపర్లను విక్రయించడం లేదు. రూ. 20స్టాంపు పేపరుకు రూ. 100 తెలిసిన వారితో సిఫారసు చేస్తే రూ. 50లు, 100 పేపర్‌ను రూ. 300కు విక్రయిస్తున్నారు. ఇదేంటని ప్రశ్నిస్తే స్టాంపు పేపర్ల కొరత ఉందని సమాధానం చెబుతున్నారు. యదేచ్ఛగా విక్రయిస్తూ అధిక ధర చెల్లించినా సిఫారసు లేనిదే బాండ్ పేపర్ లు ఇవ్వడం లేదని మండల ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్యాపిలి పట్టణంలో స్టాంప్ వెండర్ల దోపిడీకి ఉన్నత అధికారులు అడ్డుకట్ట వేసి ప్రజల జేబులకు చిల్లులు పడకుండా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.




## వైఎస్ఆర్సీపీ ఆలూరు నియోజకవర్గం మైనారిటీ అధ్యక్షునిగా కె. సర్వర్ ఖాన్ నియామకం

**చిప్పగిరి జనవరి 23 సూర్య న్యూస్** ఆలూరు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షునిగా చిప్పగిరి గ్రామానికి చెందిన మాజీ కో ఆప్షన్ మెంబర్ కె. సర్వర్ ఖాన్ ను నియమిస్తూ వైసిపి కేంద్ర పార్టీ కార్యాలయం నుంచి గురువారం ప్రకటన విడుదల అయింది. ఈ సందర్భంగా మైనారిటీ నాయకుడు కే. సర్వర్ ఖాన్ మాట్లాడుతూ వైయస్సార్సీపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి తన పై విశ్వాసంతో తనకు ఇచ్చిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కష్టపడిన ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుందని, పార్టీ కోసం కష్టపడిన వారిని పార్టీ ఎప్పటికీ మరిచిపోదని దానికి ఉదాహరణగా పార్టీలో కార్యకర్తగా ఉన్న నాకు ఆలూరు నియోజకవర్గానికి మైనార్టీ అధ్యక్షునిగా నియమించడమే అని సంతోషం వ్యక్తం చేశారు. తనను ఆలూరు నియోజకవర్గం మైనార్టీ అధ్యక్షునిగా నియమించిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి , వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి మరియు ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



# మంత్రి నారా లోకేష్ జన్మదిన శుభాకాంక్షలు

**నందలూరు జనవరి 23 సూర్య న్యూస్** ఏపీ రాష్ట్ర ఐటి మరియు ఉన్నత విద్యాశాఖ మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ గారి జన్మదిన వేడుకలు ఈ దినము బహుదానది గుండ్లూరు ఒడ్డున వెలసిన శివాలయం నందు రాష్ట్ర తెలుగుదేశం అధికార పార్టీ ప్రతినిధి అయిన మేడ విజయ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహించి శుభాకాంక్షలు తెలిపినారు .తర్వాత తన పార్టీ ఆఫీసు రాజంపేట నందు బ్లడ్ డొనేషన్ కార్యక్రమము మరియు రాజంపేట గవర్నమెంట్ హాస్పిటల్ నందు గర్భిణీ స్త్రీలకు పేద రోగులకు ఫ్రూట్స్ పంచటము మరియు రాజంపేట టౌన్ నందు చెవిటి మూగ పిల్లలకు ఫ్రూట్స్ పంచడం పేదలకు అన్నదాన కార్యక్రమం చేసినారు ఈ కార్యక్రమంలో రాజంపేట వ్యవసాయ మార్కెట్ మాజీ అధ్యక్షులు ఎద్దుల విజయసాగర్, నందలూరు మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు జంబు సూర్యనారాయణ ,మాజీ మండల అధ్యక్షులు భువన బోయిన లక్ష్మీ నరసయ్య, టంగుటూరు సర్పంచ్ మోయిద్దీన్ టంగుటూరు ఎంపీటీసీ పెంచలయ్య లేబాకు సర్పంచ్ నరసయ్య, జిల్లా మహిళా అధ్యక్షురాలు, నల్లదిమ్మాయిపల్లి టిడిపి నాయకులు పాలగిరి మల్లికార్జున రెడ్డిమాజీ సర్పంచ్ ముమ్మడి మదన్ ,అనేక మంది కార్యకర్తలు నాయకులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు.





## రెవెన్యూ సదస్సులలో వచ్చిన అర్జీల పరిష్కార నిమిత్తం క్షేత్రస్థాయిలో
# పరిశీలించిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

**అన్నమయ్య బ్యూరో జనవరి 23 సూర్య న్యూస్** రెవెన్యూ సదస్సులలో వచ్చిన అర్జీల పరిష్కార నిమిత్తం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం లోని చిన్నమండెం మండలంలో జరిగిన రెవెన్యూ సదస్సులలో వచ్చిన కొన్ని అర్జీలను పరిష్కరించేందుకు క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా బుధవారం ఉదయం చిన్నమండెం మండలాన్ని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, రెవిన్యూ సదస్సులలో వచ్చిన అర్జీల పరిష్కారాల గురించి చిన్నమండెం మండల తాసిల్దార్ కు తగు సూచనలు చేశారు.





# విద్యార్థినికి ఆర్థిక సహాయం అందజేత

**హిందూపురం జనవరి 23 సూర్య న్యూస్** స్థానిక నియోజకవర్గ పరిధిలోని లేపాక్షి మండలం సిరివరం ఉన్నత పాఠశాల విద్యార్థినికి గురువారం ఆ పాఠశాల సిబ్బంది 31500 ఆర్థిక సహాయం అందజే శారు. సిరివరం ఉన్నత పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న హర్షిత అనే విద్యార్థినికి అనారోగ్యం బాధప డుతున్న విషయం తెలుసుకున్న ఆ పాఠశాల సిబ్బంది, ఆ అమ్మాయి తల్లిదండ్రులకు ఆస్పత్రి ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేసినారు. పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఆర్థిక సహాయం చేసినందుకు ఆ విద్యార్థిని తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థిని తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# అపోహాలు వద్దు.. అర్హులందరికీ సంక్షేమ పథకాలు

## ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**మణుగూరు జనవరి 23 సూర్య న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయాలనుకుంటున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందిస్తామని అపోహలు నమ్మవద్దని నియోజకవర్గ ప్రజలకు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సూచించారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని మేదర బస్తి ముత్యాలమ్మ గుడి ఏరియాలో మున్సిపాలిటీ అధికారులు నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభల్లో ఆయన పాల్గొన్నారు. ప్రజా పాలన గ్రామసభల్లో ప్రభుత్వ అధికారులకు ప్రజలు సహకరించాలని కోరారు. ఇల్లు లేని ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లును కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లును అందిస్తామని తెలియజేశారు. గ్రామ సభల్లో దరఖాస్తు చేసుకున్న వారి పేర్లు పథకాల జాబితాలో రాకపోతే ఎవరూ కూడా అధైర్య పడవద్దని తెలిపారు. వారి కోసమే మళ్లీ ఈ గ్రామ సభలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. నాలుగు రోజులు పాటు విడతల వారీగా ఆయా గ్రామాల్లో జరిగే గ్రామ సభల్లో దరఖాస్తు చేసుకునే వారిలో నిజమైన అర్హులు ఉంటే వారికి వెంటనే పథకాలను అందించడం జరుగుతుందన్నారు. ప్రతిపక్ష పార్టీలు రెచ్చగొట్టే మాటలను ఈ ప్రభుత్వం పట్టించుకోదని చిత్తశుద్ధితో పనిచేయడమే ఈ ప్రభుత్వానికి తెలుసన్నారు. అర్హులైన ప్రతి పేదవానికి ఈ ప్రభుత్వంలో న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, రెవెన్యూ అధికారులు, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు శివ సైదులు, మండల నాయకులు, మహిళ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



సూర్య



## ఘనంగా నారా లోకేష్ బాబు
# జన్మదిన వేడుకలు

**ప్రొద్దుటూరు జనవరి 23 సూర్య న్యూస్** తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారాలోకేష్ బాబు జన్మదినం సంధర్భంగా స్థానిక నెహ్రూరోడ్డులోని



తెలుగుదేశంపార్టీ కార్యాలయం నందు నాయకులు కార్యకర్తల సమక్షంలో ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు. మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ ఎంపిపి నంద్యాల రాఘువరెడ్డి ఇతర నాయకులు కలసి కేక్ కట్ చేసి కార్యకర్తలకు ఇచ్చారు.అనంతరం నాయకులు మాట్లాడుతూ నవయువకిశోరం, యువగళం పాదయాత్రతో రాష్ట్రంలో ప్రజలతో మమేకమై తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్న నారాలోకేష్ బాబు రాబోయే రోజుల్లో యువత బంగారు భవిష్యత్తుకైలక్షల ఉద్యోగాలను తీసుకురావడానికి పలు కంపెనీలతో ఒప్పందంతో శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్లు ఆసం రఘురామిరెడ్డి , వియస్ ముక్తియర్, పట్టణ అధ్యక్షుడు ఇవి సుధాకర్ రెడ్డి , రాజుపాలెం మండల మాజీ జెడ్పిటిసి తోట మహేశ్వరరెడ్డి,కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి,యువనాయకుడు బచ్చల వీరప్రతాప్, మున్సిపల్ కౌన్సిలర్లు మురళి,మహమ్మద్ గౌస్,కమల్ బాషా,జంబాపురం రామాంజనేయులు నాగేంద్ర, టౌన్ బ్యాంక్ చైర్మన్ బొగ్గుల సుబ్బారెడ్డి,వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు నాయకులు ఘంటసాల వెంకటేశ్వర్లు, అమిర్, చల్లా రాజగోపాల్ యాదవ్, కామిశెట్టిబాబు, వంగళ నారాయణారెడ్డి, అంజి, రసూల్ గౌస్ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ పనులను సత్వరమే
# పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్**

**పుట్టపర్తి :** కాంట్రాక్టర్లు సీడీ పనులు ప్రారంభించాలి అని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. గురువారంకలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ పీడీ ఎన్. హెచ్.,ఎన్. హెచ్. ఏ. ఐ రైల్వేలు మరియు ఆర్ & బి , అటవీ శాఖ, చిన్న నీటిపారుదల, భూ సేకరణ, పలు అంశాలపై సమీక్షించారు, ఈ కార్యక్రమంలో జిల్లా ఫారెస్ట్ అధికారి చక్రపాణి తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 716 G: అనుబంధాలు మరియు పెండింగ్ సమస్యలను ఒక వారంలోపు పరిష్కరించాలి. భూ సమస్యపై ఎలాంటి సందేహాలు ఉన్న జాయింట్ కలెక్టర్, సంబంధిత ఆర్డీవోలు దృష్టికి తీసుకుని పోయి కొన్ని సమస్యలు పరిష్కరించుకోవాలని ఎమ్మార్వోలను ఆదేశించారు.716జి క్రింద కదిరి రెడ్డివారి పల్లి గ్రామ గంగమ్మ ఆలయం, ఆర్. డి. ఓ. కదిరి వద్ద పెండింగ్‌లో ఆస్తి.అనుబంధాలు మరియు పెండింగ్ సమస్యలను ఒక వారంలోపు పరిష్కరించాలి ఆదేశించారు గాజుకుంటపల్లి గ్రామం ఆలయం ఆర్. ఎస్. ఆర్. భూమి సమస్యను సందర్శించి సమస్యను పరిష్కరించాలని జాతీయ రోడ్ అధికారులను ఆదేశించారు.ప్యాకేజీ-2 సమస్యలన్నింటినీ తదుపరి సమావేశంలో చర్చించడం జరుగుతుందని తెలిపారుకదిరి కోర్టులో పెండింగ్‌లో ఉన్న 16 ఎకరాల భూమి. మండల వారీగా జాబితాను సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు సమర్పించాలి.కాంట్రాక్టర్లు సీడీ పనులు ప్రారంభించాలి.ఎన్. హెచ్. 342: ప్యాకేజీ 1: వేలూరి వెంకటరమణ 1026-2 సర్వే నంబర్ సంబంధిత అధికారులు తనిఖీ చేసి నివేదికలను సమర్పించాలని ఆదేశించారుబుక్కపట్నం మండలం సిద్ధరాంపురం గ్రామం సిమ్లా నాయక్ పెండింగ్‌లో ఉన్న అనుబంధాలు. పెండింగ్ నివేదికను రేపు ఉదయం తహశీల్దార్‌కు సమర్పించాలని ఆదేశించారు. ఈ కేసును సరిగ్గా తనిఖీ చేసి, ప్రొసీడింగ్ నివేదికను జారీ చేసిన తర్వాత మొత్తాన్ని పాస్ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎన్. హెచ్. పీడీ అశోక్ రెడ్డి డి ఈ గిడ్డయ్య, నేషనల్ హైవే మేనేజర్ ముత్యాలరావు, ఏపీ మైన్స్ అధికారి పెద్దిరెడ్డి, భూసేకరణ విభాగం అధికారులు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అఖిలపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో
# అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన

**కదిరి ఏ బి సి డబ్ల్యు బాలాజీ ని వెంటనే సస్పెండ్ చేయాలి..**

**నల్లచెరువు వార్డెన్ లక్ష్మీనారాయణ పై చర్యలు తీసుకోవాలి..**

**కదిరి :** ఈ సందర్భంగా అఖిలపక్ష విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ శ్రీ సత్యసాయి జిల్లా కదిరి డివిజన్ పరిధిలోని బీసీ హాస్టల్ లో జరుగుతున్నటువంటి అవినీతిపై విచారణకు ఆదేశించాలని కోరుకుం టూ ఎక్కడా లేని విధంగా కదిరి డివిజన్ హాస్టల్లో ప్రభుత్వం నిర్ణయించిన మెనూ కాకుండా ఆదాయానికి కక్కుతి పడి వార్డెన్ లు నిర్ణయించిన నాశరకమైనటువంటి భోజనం పెడుతూ విద్యార్థుల కడుపు కొడుతున్నటువంటి స్థానిక డివిజన్ అధికారి విచారణ పేరుతో వార్డెన్ లకు చుక్కలు చూపిస్తూ నెలనెలా మామూలు పేరుతో వసూలు చేస్తున్నాడని అదేవిధంగా ఎదురు తిరుగుతున్న వార్డెన్లను మరియు వర్కర్లను కులం పేరుతో దూషిస్తూ తిట్టడం వంటి ఘటనలో నెలకొన్నవి ఇతను పై ఇంతవరకు చర్యలు తీసుకోలేదు , అతని అన్ని ఆస్తులు బ్యాంక్ బ్యాలెన్సు పై విచారణ చేయాలి అదేవిధంగా వార్డెన్లకు బిల్లులు పడుతూనే 10% కమిషన్ ఇతనికి ఇవ్వకపోతే ఇతను ఉగ్రరూపం ఇక్కడచూడాల్సి వస్తుందో అని భయపడుతూ ఉద్యోగాలు చేయాల్సి వస్తుందని భయపడుతూ వార్డెన్ లు బ్రతుకుతున్నారు, కొంతమంది వార్డెన్లను బినాములుగా పెట్టుకుని ఎక్కడ ఏ డివిజన్లో లేని గొడవలు కదిరి డివిజన్లో వార్డెన్ల మధ్య సృష్టించే ఏ బీసీ డబ్ల్యూ ఓ పబ్బం గడుపుతూ వివాదాల కేరాఫ్ అడ్రస్ గా నల్లచెరువు హాస్టల్ వార్డెన్ లక్ష్మీనారాయణ నీ కాపాడుతూ కొన్ని విద్యార్థి సంఘాలను పెంచి పోషిస్తు తిట్టించడం రోజు గొడవలు చేసి డిపార్ట్మెంట్ పరువు తో పాటు కదిరి డివిజన్ యొక్క పరువును బజారుకీడుస్తూ జిల్లా కలెక్టర్ ని సైతం దుర్భాషలాడుతున్నటువంటి వార్డెన్ లక్ష్మీనారాయణ పై వెంటనే చర్యలు తీసుకోవాలని చెప్పేసి అఖిలపక్ష విద్యార్థి సంఘాల గా తెలియజేస్తున్నాం లేనియెడల దశలవారీగా ఉద్యమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరిస్తున్నాం, ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు శేషం మహేంద్ర, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాబ్జాన్, ఎం ఎస్ఎఫ్ జిల్లా ఇన్చార్జ్ మహేంద్ర రాజు, వైయస్సార్ ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు చంద్ర మరియు విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు

# నేతాజీ ఆశయాల స్ఫూర్తి కొనసాగించాలి

**పత్తికొండలో ఘనంగా నేతాజీ జయంతి**

**పత్తికొండ:** భారతదేశ స్వాతంత్ర్యం, ఐక్యత కోసం పోరాడిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయాల స్ఫూర్తిని కొనసాగించాలని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రంగస్వామి, సీనియర్ న్యాయవాదులు ఎల్లారెడ్డి, మైరాముడు,సత్యనారాయణ, హెచ్ కే లక్ష్మన్న, నాగేష్, మల్లికార్జున, నరసింహయ్య అన్నారు. జాతీయ నాయకులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128 వ జయంతిని గురువారం పత్తికొండలో న్యాయవాదులు ఘనంగా నిర్వహించారు. స్థానిక న్యాయవాదుల సంఘం కార్యాలయంలో నేతాజీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

## నారా లోకేష్ పుట్టినరోజున వాడపల్లి ఆలయంలో
# బండారు సంజీవ్ ప్రత్యేక పూజలు

**ఆత్రేయపురం జనవరి 23సూర్య న్యూస్ :**



వాడపల్లి ఏడు వారాల వెంకటేశ్వర స్వామిని కొత్తపేట ఎమ్మెల్యే సత్యానందరావు తనయుడు బండారు సంజీవ్ దర్శించుకున్నారు.నారా లోకేష్ కోసం ప్రత్యేక పూజలు చేయించారు. దేవస్థానం నల్లం సూర్య చక్రధరావు సంజీవ్ కి ప్రత్యేక దర్శనం కల్పించి అర్చక స్వాములతో ఆశీర్వచనం చేయించారు . ఈ సందర్భంగా సంజీవ్ మాట్లాడుతూ



ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి నారా లోకేష్ పుట్టిన రోజు వాడపల్లి వెంకటేశ్వర స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. అనంతరం నాయకులు కార్యకర్తలు ఏర్పాటుచేసిన కేక్ కటింగ్ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఆయన వెంట వాడపల్లి దేవస్థానం మాజీ చైర్మన్ జిల్లా నీటి



ప్రాజెక్టు ఉపాధ్యక్షులు కరటూరి నరసింహారావు, తెలుగుదేశం పార్టీ ముదునూరి వెంకటరాజు గబ్బర్ సింగ్, లొల్ల సర్పంచ్ కాయల జగన్నాథం, ముల్లపూడి భాస్కర్, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గణతంత్ర వేడుకల్లో ఎన్ఎస్ఎస్ వాలంటీర్ గా
# హొళగుంద విద్యార్థిని



**హొళగుంద జనవరి 23 సూర్య న్యూస్:** దేశ రాజధాని ఢిల్లీలో జరగనున్న గణతంత్ర వేడుకల్లో నిర్వహించే పరేడ్ క్యాంపులో హొళగుంద మండల కేంద్రానికి చెందిన విద్యార్థిని సర్లీన్ ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్ గా ఎంపికైనట్లు విద్యార్థిని తండ్రి కుమార్ తెలిపారు. విద్యార్థిని సర్లీన్ 1 వ తరగతి నుండి ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం వరకు హొళగుంద లో విద్యాభ్యాసం చేసింది. ప్రస్తుతం కర్ణాటక రాష్ట్రంలోని సింధనూరులో డిగ్రీ చదువుతోందని తల్లిదండ్రులు కుమార్, సుధా తెలిపారు. గణతంత్ర వేడుకల్లో ఎన్ఎస్ఎస్ వాలంటీర్ గా ఎంపికవడం పట్ల తల్లిదండ్రులతోపాటు గ్రామస్తులు విద్యార్థినిని అభినందిస్తున్నారు.

## ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్
# జయంతి వేడుకలు

**దేవనకొండ జనవరి 23 సూర్య న్యూస్:** బ్రిటిష్ వాళ్లకి సింహ స్వప్నంలా వారి గుండెల్లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ నిలిచారని ఉచిరప్ప, రామంజి, మల్లికార్జున రెడ్డి,



పి.రఘునాథ్, కుక్కల తిమ్మయ్య పేర్కొన్నారు.పంచాయతీ కార్యాలయంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతస్వాతంత్రోద్యమంలో చురుకుగా పాల్గొని బ్రిటిష్ వాళ్ళకి సింహ స్వప్నం లాగా మారారని కొనియాడారు.బ్రిటిష్ వాళ్లని గడగడ లాలించిన వ్యక్తి సుభాష్ చంద్రబోస్ అని, భారత స్వాతంత్రం కోసం నిస్వార్థంగా కృషి చేసినటువంటి వ్యక్తని వారిని ఆదర్శంగా తీసుకొని భారతదేశ సమగ్రత ఐక్యతలను కాపాడడానికి ఎప్పుడూ ముందు ఉండాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సచివాలయం సిబ్బంది, కూటమి నాయకులు,రంగన్న, నరేష్, రామకృష్ణ, బంగి రవీంద్ర, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో పలు కుటుంబాలను పరామర్శించిన
## జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు కో ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి

**తూర్పుగోదావరి /కోరుకొండ జనవరి 23 సూర్య న్యూస్:** కోటి గ్రామానికి చెందిన దేవన దుర్గారావు ఇటీవల స్వర్గస్తులైన విషయం జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు కో



ఆర్డినేటర్ బత్తుల వెంకట లక్ష్మి స్థానిక నాయకుల ద్వారా తెలుసుకుని నేడు వారి కుటుంబసభ్యులను పరామర్శించి మనోధైర్యం చెప్పడం జరిగింది. సీతానగరం మండలం వెదుళ్ళపల్లి గ్రామానికి చెందిన తన్నీరు గంగరాజు ఇటీవల స్వర్గస్తులైన విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకుని నేడు వారి కుటుంబసభ్యులను పరామర్శించి మనోధైర్యం చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి ఆధ్వర్యంలో
# లోకేష్ జన్మదిన వేడుకలు

**తూర్పుగోదావరి /కోరుకొండ జనవరి 23 సూర్య న్యూస్:** రాజమహేంద్రవరం రుడా చైర్మన్ బొడ్డు అనంత వెంకటరమణ చౌదరి ఆధ్వర్యంలో గురువారం రాష్ట్ర ఐటి, విద్యాశాఖ మంత్రి





నారా లోకేష్ జన్మదినోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. కోరుకొండ మండలం బూరు గుపూడి గేటు వద్ద గల రాజానగరం తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మాజీ మంత్రి కేఎస్ జవహర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కె.ఎస్ జవహర్ మాట్లాడుతూ నారా లోకేష్ బాబు కోటి సభ్యత్వాలు నమోదు చేసి రికార్డు సృష్టించారని పేర్కొన్నారు బొడ్డు వెంకటరమణ చౌదరి భారీ ఎత్తున రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం ఆనందదాయకమన్నారు. రుడా చైర్మన్ తెలుగుదేశం పార్టీ రాజానగరం ఇన్చార్జి బొడ్డు వెంకటరమణ చౌదరి మాట్లాడుతూ ఐటీ,విద్యాశాఖ మంత్రి అయినటువంటి తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు నారా లోకేష్ బాబు తన తాత తండ్రి వారసత్వాన్ని పునుగుపుచ్చుకున్నారని అన్నారు .భవిష్యత్తు నాయకుడిగా ఆయన మరింత ఉన్నత స్థానానికి వెళ్లాలని అన్నారు .ఎన్నో ఆటంకాలను ఎదుర్కొని యువ గళం పాదయాత్రను పూర్తి చేసిన ఘనత లోకేష్ బాబుది అని వెంకటరమణ చౌదరి అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు,
# యువతకు ప్రోత్సాహం

**విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు**

**తూర్పుగోదావరి /గోకవరం జనవరి 23సూర్య న్యూస్:** క్రీడల్లో ప్రతిభ కనబరిచిన, విద్యార్థులు, యువతకు ప్రోత్సాహం అందిస్తామని, విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన



అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు అన్నారు. గోకవరం వేదం బ్యాట్మెంటన్ అకాడమీ కోచ్ జంజాల సాయి ప్రసాద్ ఆధ్వర్యంలో గోకవరంలోని పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు చెన్నైలోని ఎస్.ఎస్ %డ% ట్రాన్స్ ఫారం, వి.ఎ స్పోర్ట్స్ నిర్వహించిన సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ ఓపెన్ స్టేట్ టోర్న్ మెంట్ లోని పలు విభాగాల్లో విజేతలుగా నిలిచి, బహుమతులను గెలుపొందారు. ఈ విద్యార్థులకు కంబాల శ్రీనివాసరావు 19,000 వేలు రూపాయలను స్పాన్సర్ చేశారు. గెలిపొందిన విజేతలందరూ కంబాల శ్రీనివాసరావు వద్దకు వచ్చి ఆయను కలిశారు.ఈ సందర్భంగా విద్యార్థులను వారిని తీర్చిదిద్చిన కోచ్ ని కంబాల శ్రీనివాసరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాథ రావు శర్మ, కట్టా కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

# యువనేత తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి

**విద్యాశాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలు..ఇందుకూరు పంచాయితీలో ఘనంగా జన్మదిన వేడుకలు**

**తూర్పుగోదావరి/ దేవిపట్నం జనవరి 23సూర్య న్యూస్,:-** యువనేత తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, విద్యాశాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలు ఇందుకూరు పంచాయితీలో నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా వారు కేక్ కట్ చేసి మీడియాతో మాట్లాడుతూ... తెలుగువారి అభివృద్ధికి పురోభివృద్ధికి బాటలు వేసే చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పని చేస్తున్నటువంటి లోకేష్ బాబు కి ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నా మని ఐటీ రంగమే కాకుండా విద్యా రంగంలోనూ అన్ని రంగాల్లోనూ తనదైన ముద్ర వేసుకొని ఈ రాష్ట్ర భవిష్యత్తు కోసం అహర్నిశలూ కృషి చేస్తూ భావితరాలకు ఆశాజ్యోతిగా అదేవిధంగా కార్యకర్తలకు అండగా ఉన్నటువంటి లోకేష్ బాబు కి ప్రత్యేకంగా మరొక్కసారి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ రాష్ట్రంలో భావి నాయకుడిగా తెలుగుదేశం పార్టీని తెలుగువారు ఉన్నంతకాలం తీసుకువెళ్లే విధంగా







ప్రయత్నాలు చేస్తూ అదేవిధంగా కార్యకర్తలకు మనోధైర్యం ఇస్తున్నటువంటి లోకేష్ బాబు కి మరొక్కసారి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు తైలం గంగాధర్, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి గోళ్ళ చంటిబాబు,రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి చవలం శివరామకృష్ణ, అరకు పార్లమెంటు బీసీ సెల్ ఉపాధ్యక్షుడు ముచ్చు నాగేశ్వరరావు, నియోజవర్గ మీడియా కోఆర్డినేటర్ కేశవరపు చంద్రకుమార్(మీ పండు),మాజీ ఎంపీటీసీలు చారపు రాంబాబు,కీర్తి గంగరాజు,ఇరేటి బ్రాహ్మజీ, పిసా కమిటీ ఉపాధ్యక్షులు కందికొండ గౌరిశ్వరి,ముచ్చు బాబురావు(లోకల్ సీఎం), అరకు పార్లమెంటు ఎమ్ స్ పి అధ్యక్షులు పల్లపాటి నాగేశ్వరావు,లంక హరి,రాచ శ్రీనివాసరెడ్డి,దబ్బా నాని,కర్రీ రాజీవ్, మల్లేష్, పాతాళ పండు,జనసేన నాయకులు కొమరం దొరబాబు, కారం దుర్గ ప్రసాద్, కొండ్ల సురేష్ రెడ్డి, తెలుగు మహిళలు జమ్మూ కవిత, ఇరేటి సుజాత, ఇరేటి పార్వతి,తదితరులు పాల్గొన్నారు.